జనరాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి-1 సంచిక - 17 పక్షపత్రిక సెప్టెంబర్ 1-15, 2010




# కలెక్టర్‌గా పనిచేసిన చోటే పోరుబాట

# తమిళనాడు శాఖ ఆవిర్భావ దృశ్యాలు



















నది తనదైన స్వేచ్ఛతో ప్రవహిస్తుంది. కాని వరద రెండు ఒడ్డులతో నియంత్రించబడుతుంది. అలా నియంత్రించబడనట్లయితే ఆ స్వేచ్ఛ వృధా అవుతుంది. – ఆచార్య వినోబా భావే

## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| మున్సిపల్ ఎన్నికల వాయిదా వద్దు | 5 |
| లోక్‌సత్తా పార్టీ ఒక పరిశీలన | 6 |
| న్యాయ సంస్కరణలు | 7 |
| ఆస్తి పన్ను | 11 |
| చట్ట సభల్లో సామాన్యుల ప్రవేశం | 11 |
| సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యలు | 11 |
| తెలంగాణ విమోచన దినోత్సవం | 12 |
| కనపర్తి థర్మల్ ప్లాంట్ | 12 |
| ఎమ్మార్ నిందితులపై అవినీతి చట్టం | 13 |
| యూరియా నిల్వలు | 13 |
| గనుల, ఖనిజాలపై ప్రజాభిప్రాయ సేకరణ | 14 |
| విశాఖ జిల్లాలో విద్యార్థి సత్తా | 14 |
| ప్రజా ధర్నా జిల్లాల సమాచారం | 15 |
| జీవితం – మహా కార్యం | 17 |
| ప్రజా ధర్నా జిల్లాల సమాచారం | 21 |
| జిల్లాల సమాచారం | 30 |


# లోక్‌సత్తాకు ప్రత్యామ్నాయం లేదు

**సంపాదకీయం**

"దేశరాజకీయాలను మార్చేందుకు లోక్‌సత్తా పార్టీ మినహా ప్రత్యామ్నాయం లేదు. అందువల్ల ఎటువంటి పరిస్థితుల్లో రాజీపడకుండా లక్ష్యాన్ని సాధించేందుకు పరిమిత వనరుల్ని ప్రభావవంతంగా వినియోగించుకుంటూ ముందుకెళ్లాలి. మిగిలిన పార్టీల కళ్లల్లో నుంచి చూస్తూ మనల్ని అంచనా వేసుకోవద్దు. పార్టీల మోడల్ వేరు, లోక్‌సత్తా మోడల్ వేరు, మిగిలిన పార్టీల్లోని వారు డబ్బు, ఆర్భాటం, మీడియా కవరేజీతో చెలామణి అవ్వచ్చు, కానీ లోక్‌సత్తాలో ఎదగటానికి అధ్యయనం, నాయకత్వ లక్షణాలు, నిబద్ధతతో ప్రజల్ని మేలుకొలుపుతూ సమీకరించటం మినహా మార్గం లేదు. ఈ వాస్తవాన్ని ప్రతి కార్యకర్తా అర్థం చేసుకోవాలి. భారతదేశంలో చరిత్రాత్మక మార్పు కోసం లోక్‌సత్తా పోరాడుతోంది. అటువంటి మార్పు రావాలంటే సమిష్టి కృషి, ఆత్మగౌరవ భావన, దూరదృష్టి కావాలి. దూరనక్షత్రాలను బట్టి మనం లక్ష్యాలను నిర్దేశించుకోవాలి తప్ప, వస్తూ పోతుండే మిణుగురు పురుగుల్ని బట్టి కాదు.

లోక్‌సత్తా భావజాలాన్ని ఆచరణాత్మకరీతిలో తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున శిక్షణాకార్యక్రమాలు నిర్వహించాలి. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలి. రాజకీయమంటే భావజాలం ద్వారా స్ఫూర్తిని నింపటం. నిరంతర శిక్షణ, సంస్థాగత నిర్మాణం, ఆచరణ... ఈ మూడింటి సమన్వయంతో లోక్‌సత్తాను విస్తరింపచేయాలి. సరైన నిర్మాణబలం లేకుండా సరైన ఫలితాలు సాధించలేము.

సమీప భవిష్యత్తులో పట్టణ ప్రాంతాలు లోక్‌సత్తాకు ప్రధాన కార్యక్షేత్రాలు. అక్కడ్నుంచి దశలవారీగా పల్లెల్లోకి విస్తరించాలి. మున్సిపాలిటీలకు ప్రత్యక్ష ఎన్నికలు, వార్డు స్థాయిలో తలసరి రూ.1000 కేటాయింపుతో ప్రజలకు సాధికారత పట్టణ ప్రాంతాల్లో ప్రచారానికి కీలకం కావాలి. రాజకీయాలు మారితే తమ జీవితాలు ఎలా మారతాయో గ్రామస్థాయిలో లోతైన ప్రచారం చేయాలి. 2009, అక్టోబర్ వరదల్లో దెబ్బతిన్న కృష్ణాకరకట్టల పునర్నిర్మాణం, హైదరాబాద్‌కు కృష్ణా మూడోదశ పథకం జలాలు అంశాల మీద రాష్ట్రస్థాయి కార్యక్రమాల్ని రూపొందించాలి".

**పేదరికం కారణంగా ఇంత వరకు ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టం అయ్యాయి**

– నానీ పాల్కీవాలా

# లోక్‌సత్తా టైమ్స్ - కొత్త రాజకీయ పక్షపత్రిక

*సెప్టెంబర్ 1-15, 2010 సంపుటి - 1 సంచిక - 17*

ప్రధాన సంపాదకులు : డా॥ జయప్రకాష్ నారాయణ్

సంపాదకవర్గం : జి. రాజారెడ్డి
సి.హెచ్. మాధవరావు
గరిమెళ్ళ నారాయణ
కె.వి. కుటుంబరావు

వర్కింగ్ ఎడిటర్ : కొంగర గంగాధర రావు

ప్రచురణ కర్త : డా॥ జయప్రకాష్ నారాయణ్
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్టు, సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082
ముద్రణ : కళాజ్యోతి ప్రాసెస్ ప్రై. లి., 1-1-60/5, ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్, హైదరాబాద్

**పోస్ట్ బాక్స్ నెంబర్ 100, హైదరాబాద్ - 500 004**


# రాజ్యాంగం

## ఆర్టికల్ నం. 8

➢ **వేరే ఇతర దేశములలో నివసిస్తున్న జన్మతః భారతీయులైన వారి పౌరసత్వ హక్కు**

ఆర్టికల్ 5లో ఏ విధంగా ఉన్నా ప్రవాస భారతీయులను కూడా భారత పౌరులుగా భావించవచ్చు. అయితే వారి తండ్రి, తల్లి, తాత, నాయనమ్మ, అమ్మమ్మలు ఎవరైనా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1935లో నిర్వచించిన అవిభక్త భారతదేశంలో జన్మించిన వారయి ఉండి మరియు వారు నివసిస్తున్న దేశంలోని భారత రాయబార కార్యాలయమందు భారత పౌరసత్వ హక్కు నిమిత్తం అందుకొరకై డొమినియన్ ఆఫ్ ఇండియా లేక భారత ప్రభుత్వం నిర్ణయించిన నమూనాలో ఈ సంవిధానం ప్రారంభమునకు ముందు గానీ లేక తరువాత గానీ దాఖలు చేసుకొనిన యెడల అట్టి వ్యక్తిని భారతపౌరుడిగా పరిగణించవచ్చు.

## ఆర్టికల్ నం. 9

➢ **తమంతట తాము ఇతర దేశములందు పౌరసత్వ హక్కును సంపాదించుకొన్నవారు భారతపౌరులు కారు**

తమంతట తాముగా ఏ ఇతర దేశములోనైన పౌరసత్వ హక్కు సంపాదించుకొన్న వారు భారతీయ పౌరులు కారు. ఆర్టికల్ 5, ఆర్టికల్ 6, ఆర్టికల్ 8లోని అంశములు వారికి వర్తించవు.

**మీరూ రాయండి :** లోక్‌సత్తా టైమ్స్ మీ పత్రిక. పత్రికలో మీకు నచ్చినవీ, నచ్చనివీ, కోరుకుంటున్నవీ... ఏవైనా మాకు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా తెలియజేయండి. కొత్త రాజకీయానికి ప్రజల్ని కేంద్రబిందువుగా తీర్చిదిద్దేందుకు ఈ పత్రికను ఉపయోగించుకోండి.

**చిన్న బెజ్జం పెద్ద నౌకనే ముంచగలదు** - థామస్ పుల్లర్

# రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పక్షపత్రిక ఎటువంటి భావజాలంతో వెలువడుతుందో మీ అందరికీ తెలుసు, ఇందుకు అనుగుణమైన రచనల్ని ఎవరైనా నేరుగా పత్రిక చిరునామాకు పంపవచ్చు.


## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | కలర్ |
|---|---|---|
| 1/8 పేజీ (వి కార్డు) | రూ॥ 1000 | రూ॥ 1500 |
| 1/4 పేజీ | రూ॥ 2000 | రూ॥ 3000 |
| సగం పేజీ | రూ॥ 4000 | రూ॥ 6000 |
| పూర్తి పేజీ | రూ॥ 8000 | రూ॥ 12000 |
| సెంటర్ స్ప్రెడ్ | రూ॥ 12000 | రూ॥ 18000 |
| బ్యాక్‌పేజి | - | రూ॥ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | రూ॥ 15000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | రూ॥ 12000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/ డిడి రూపంలో పంపగలరు.
- దయచేసి మీ ప్రకటనలు ప్రతినెలా 5వ, 20వ తేదీల్లోగా పంపించగలరు.
- ప్రకటన రుసుము ముందుగానే చెల్లించగలరు


## మీ ఫీడ్‌బ్యాక్ పంపవలసిన చిరునామా


ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్టు, సోమాజిగూడ,
హైదరాబాద్ - 500 082
ఫోన్: 040-2323 1818
loksattatimeslsp@gmail.com


## లోక్‌సత్తా టైమ్స్ చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. లోక్‌సత్తా టైమ్స్ అభిమానులకు, పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుంది. మీ దగ్గరలోని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యాలయాలను గాని, హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని గాని సంప్రదించగలరు. ఫోన్: 040-2323 1818.

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ- మెయిల్ చెయ్యవచ్చు.

విడి ప్రతి : రు. 10
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500


బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **టి. జ్యోతి**
ఫొటోలు : **ఎన్. సంజీవ్ కుమార్**

# మున్సిపల్ ఎన్నికల వాయిదా వద్దు

- రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కకండి
- రిజర్వేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కే అప్పగించండి
- 5 డిమాండ్లతో సీఎం రోశయ్యకు లోక్‌సత్తా కార్యానిర్వాహక అధ్యక్షులు డి.వి.వి.యస్. వర్మ లేఖ

**విషయం: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు, అధికార వికేంద్రీకరణకు తక్షణ చర్యల గురించి...**

### 1. మున్సిపల్ ఎన్నికల వాయిదా రాజ్యాంగ విరుద్ధం

రాష్ట్రంలో మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు 2010 సెప్టెంబరు నెలాఖరు లోగా ఎన్నికలు నిర్వహించవలసి వుంది. కాని ప్రభుత్వం మున్సిపాలిటీలలో రిజర్వేషన్ల నిమిత్తం బి.సి.గణన పేరుతో ఈ ఎన్నికలను వాయిదా వెయ్యాలని తలపెట్టడం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమైనదిగా లోక్‌సత్తా పార్టీ భావిస్తున్నది. 74వ రాజ్యాంగ సవరణ తర్వాత గడువులోగా ఎన్నికలు విధిగా జరిపించి తీరాలి. తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం, ప్రజాపాలనకు బదులు కమీషనర్ల పాలన రుద్దడం, ఎన్నికలను వాయిదా వెయ్యడం అనుచిత చర్యగా మేం భావిస్తున్నాం. అందుచేత సకాలంలో మున్సిపల్/కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం.

### 2. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కే రిజర్వేషన్ల ప్రక్రియ

మున్సిపల్ ఛైర్మన్ / మేయర్, వార్డు కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చెయ్యడం, వార్డుల పునర్విభజన చెయ్యడం వంటివి మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అంతర్భాగం. వీటి నిర్ణయాధికారాన్ని ఎన్నికల కమీషన్‌కు దాఖలు పర్చడానికి బదులు రాష్ట్రప్రభుత్వం వీటిని తన ఆధీనంలో వుంచుకుని ఎన్నికల గడువు ముగిసే సమయంలో రిజర్వేషన్లు ఖరారు చెయ్యడానికి బి.సి గణన పూర్తి కాలేదని లేదా వార్డుల పునర్విభజన జరగాల్సి వుందనే సాకులు చూపించి ఎన్నికల వాయిదాను తప్పనిసరి చేస్తున్నది. ఎన్నికల వాయిదాలకు రాజ్యాంగ ఉల్లంఘనకు ఇవి రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లో సాధనాలు అవుతున్నాయి.

**మహారాష్ట్ర, గుజరాత్, కేరళ, బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన బాధ్యతను ఎన్నికల కమిషన్‌కు అప్పగించాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తక్షణమే వీటి బాధ్యతను రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అప్పగించాలని కోరుతున్నాం.**

### 3. మేయర్లు/ఛైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు

2005 వరకు రాష్ట్రంలో మున్సిపల్ ఛైర్మన్/ మేయర్ పదవులకు ఓటర్లు అందరూ ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతి వుండేది. అది ఉత్తమమైన ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతి. కాని 2005లో దీనిని పరోక్ష ఎన్నికలుగా మార్చడం జరిగింది. కౌన్సిలర్‌ల బేరసారాలకు, ఆయారాం గయారాంల ఆవిర్భావానికి ఆ తర్వాత అంతులేని అవినీతికి ఈ పద్ధతి మరింతగా ద్వారాలు తెరుస్తుంది. అందుచేత ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతిని ప్రవేశపెట్టి ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాం.

### 4. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు

స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయబోతున్నందున రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే మహిళలకు 50 శాతం రిజర్వేషన్లకు వీలు కల్పిస్తూ ఎన్నికలు నిర్వహించాల్సిందిగా కోరుతున్నాం.

### 5. వార్డు కమిటీలు - వికేంద్రీకరణ

మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు విధులు, నిధులు, సిబ్బంది బదలాయింపులో రాష్ట్రం ఎంతో వెనుకబడి ఉంది. అలాగే "వార్డు కమిటీ"ల ఏర్పాటుకు చట్టం చేసి రెండేళ్ళు గడిచిపోయాయి. మరింత వికేంద్రీకరణ కోసం వెంటనే వార్డు కమిటీలు ఏర్పాటు చేసి నిధులు సమకూర్చి ఎక్కడి సమస్యలకి అక్కడే తక్షణ పరిష్కారాలకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం. **ఈ అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణలకు, రెండవ పాలనా సంస్కరణల కమిషన్ చేసిన సిఫార్సులకు లోబడినవే. అందుచేత లోక్‌సత్తా పార్టీ ప్రతిపాదిస్తున్న పై అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం.**

**లోక్‌సత్తా రాష్ట్రవ్యాప్త 'ప్రజాధర్నా' అంచనాలకు మించి విజయవంతం... ఇక మున్సిపాలిటీలలో వరుసగా కార్యక్రమాలు**

మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ, అధికార వికేంద్రీకరణతో మున్సిపల్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లోక్‌సత్తా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు/ కార్పొరేషన్ల కార్యాలయాల ఎదుట ఆగస్టు 25న నిర్వహించిన ప్రజాధర్నా కార్యక్రమం అంచనాలకు మించి విజయవంతమైందని వర్మ తెలిపారు. సాయంత్రం 4గం॥ వరకూ అందిన సమాచారం ప్రకారం 52 మున్సిపాలిటీల వద్ద (9 కార్పొరేషన్లతో కలిపి) లోక్‌సత్తా శ్రేణులు ధర్నా నిర్వహించాయని చెప్పారు. ప్రజాధర్నా కార్యక్రమం నాంది మాత్రమేనని, ఇక ప్రజా సమస్యల మీద మున్సిపాలిటీలలో వరుసగా కార్యక్రమాల్ని నిర్వహిస్తాం.

లోక్‌సత్తా పార్టీ మూడేళ్ళ ప్రస్థానం

# ఒక పరిశీలన

ఎ. అన్నపూర్ణ

లోక్‌సత్తా పార్టీ ఆవిర్భవించి రాబోయే అక్టోబర్ నెలనాటికి మూడు సంవత్సరాలు పూర్తి కాబోతున్నాయి. ఈ సందర్భంగా ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. చెయాల్సిన కృషి నిర్వహించాల్సిన బాధ్యత వుంది. పార్టీని స్థాపించిన అధ్యక్షులు డా॥జయప్రకాష్ నారాయణ్ ఎంతటి నిరాడంబరుడో నిజాయితీపరుడో అందరికీ తెలుసు. పేదల పట్ల ఆదరణ వారిని దిగజార్చే రాజకీయ కుతంత్రాలపట్ల వేదన ఉన్నతమైన ఆశయాలు అవినీతిలో కూరుకుపోయిన వ్యవస్థపట్ల ఆవేదన కలిగిన వ్యక్తి. ఉన్నతవిద్య మంచిమనసు అరుదైన వ్యక్తిత్వం వీరిస్వంతం. రాజకీయాలను మార్చి ప్రజలనే ప్రభువులు చేసి వారి సమస్యలను వారే తీర్చుకోగల స్థాయికి చేర్చే అధికారాలను అందివ్వడమే ధ్యేయంగా గలవారు. ఇంతవరకూ కొనసాగుతున్న కుటిల రాజకీయాలకు అతీతంగా నూతన రాజకీయాలను ఆవిష్కరించాలనే తపనగల మహోన్నత వ్యక్తి. అధికారం, పదవులు కోరిన వారు లోక్‌సత్తా పార్టీని ఏర్పాటు చేయలేదు.

అయితే లోక్‌సత్తా పార్టీ ఎందుకు ఏర్పడిందో అర్థంచేసుకున్న వారు, కొద్దిమంది మాత్రమే కనబడుతున్నారు. ఇప్పటి రాజకీయాలను గురించి క్షుణంగా తెలిసినవారు అంతులేని అవినీతిపట్ల విసిగిపోయిన వారు, మంచి రాజకీయాలపట్ల ఆశతోవున్నవారు పార్టీ సిద్ధాంతాల పట్ల హర్షం వెలిబుచ్చేవారు ఒక వర్గం. పార్టీ బలంగాలేదనే చిన్నచూపు, కార్యకర్తలలో స్థిరంగా వుండేవారు లేరనే నిరాశా నిస్పృహ రాజకీయాలు కొత్త కనుక అనుభవరాహిత్యం సరియైన ప్రణాళికలు లేవనే బాధ ముఖ్యంగా పార్టీని నడపగల ఆర్థికసత్తా లేదనే చులకనభావం మరొక వర్గంలోనూ కనబడుతోంది. కేవలం జెపిగారి ఆదర్శాలపట్ల ఆకర్షితులైన ఆయన సన్నిహితులు, స్నేహితులు వీరితో మాత్రమే పార్టీ నిర్మించబడింది అనే భావనా ప్రజలలో కనబడుతోంది. వీటికి తొలగించే ప్రయత్నం కష్టమే అయినా అమలు చేయాలి.

మరొక విషయం ప్రజలకు రాజకీయ పార్టీల పట్ల దృక్పధంలో మార్పురాలేదు. మానివాసప్రాంతంలో రోడ్లు బాగాలేవు. డ్రైనేజి వ్యవస్థ ఘోరంగా వుంది. పరిశుభ్రతలేదు. చెత్తను తొలగించడం లేదు. దోమలు, ఈగలతో వ్యాధుల బారిన పడుతున్నాం. మంచి నీటి సరఫరా సరిగాలేదు. మా సమస్యలను తీర్చాలి. ఇప్పుడే ఈ క్షణంలోనే ఇదీ వారి వాదన. నిజమే సమస్యలున్నాయి. వీటిని తీర్చగలిగి ప్రజలకు ప్రశాంతజీవనం ఏర్పాటు చేయగలిగితే అంతకంటే ఆనందంలేదు. అయితే ఇది నిన్న మొన్నటిదికాదు. ఎన్నో సంవత్సరాలుగా వారునుభవించేది కాబట్టి వారు సహనం కోల్పోయారు. అయితే వీటిని ఒక్క సంవత్సరంలోనే తీర్చగలగటం కేవలం ఒక్క అసెంబ్లీ మెంబరుతో సాధ్యమా? సమస్యలను సంబంధిత వ్యక్తులకు అర్జీల ద్వారా అధికారులకు తెలియచేయాలి. సభలో బిల్లు ప్రవేశపెట్టాలి. ఆ తర్వాత నిధలు కేటాయించాలి. తర్వాత పని మొదలు పెట్టే చర్యలు తీసుకోవాల్సింది సంబంధింత అధికార్లు. అంతేకాని ఒక్క వ్యక్తి వలన కాదు. అంచెలంచెలుగా తీర్చగల పద్ధతులు ద్వారా నెరవేరాలి. ఇవన్నీ ప్రజలకూ తెలియనివి కావు. వీటికే ఎన్నో చెప్పలేని ఆటంకాలు. ప్రజలు సహకరిస్తే వారి అవసరాలు తప్పకుండా తీరుతాయి. తగినసమయం తగినసమయం ఇవ్వాలికదా! స్వచ్ఛమైన అవినీతి రహిత సమాజం కోసం ప్రతి వ్యక్తీ బాధ్యత వహించాల్సిన అవసరం వుంది.

పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అహర్నిశలు అంకిత భావంతో పనిచేయాల్సి వుంటుంది. సభ్యులు, కార్యకర్తలు పెరిగారు. నిధులు కూడా కొద్ది కొద్దిగా సమకూర్చుకుంటున్నాం. ప్రజలసహకారమూ తోడైతే నూతన రాజకీయ వ్యవస్థకు బాట వేయగలం. ఈ ప్రయత్న ఫలించడానికి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే ప్రక్రియ నిరంతరమూ కొనసాగుతూనే వుండాలి. ఇదంతా మనకు తెలియనిదికాదు. ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలలో వున్నవారు పదవీ విరమణ తర్వాత హైదరాబాద్ నగరానికి వచ్చి స్థిర పడుతున్నారు. వారిలో కొందరికి లోక్‌సత్తా పార్టీ గురించి సరియైన అవగాహన లేదు. ఇటీవల నా స్నేహితురాలి బంధువు ఒకరు ముంబై బి.ఆర్.సిలో ఉన్నతోద్యోగిగా పనిచేసి రిటైర్ అయిన తర్వాత హైదరాబాద్ వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. అలాగే విదేశాల నుంచీ వచ్చేవారూ వున్నారు. నాఫ్రెండ్ నన్ను వారికి పరిచయం చేస్తూ లోక్‌సత్తా పార్టీ సభ్యురాలిగా పరిచయం చేసింది. ఆయన వెంటనే ముంబై నుంచి వెలువడుతున్న వార్తాపత్రిక వారు ఏర్పాటు చేసిన పార్టీయా? అని అడిగారు. మహారాష్ట్రలోని దినపత్రికకు, ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పార్టీకి సంబంధం ఎలావుంటుంది, అనే ఆలోచన వారికి తోచలేదంటే ఆయన చదువులేని వారు కాదు, గ్రామస్తుడూ కాదు. అలా అని ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపట్ల ఆసక్తి లేదా అంటే తెలంగాణా ఉప ఎన్నికలూ ఇంతకుముందు జరిగిన పరిణామాలు అన్నీ చర్చించారు. (ధరమ్‌కరమ్ రోడ్‌లోర సి.ఎం.ఇంటిదగ్గర వుంటారు వారు) ఎంతోకాలంగా మన పార్టీ అధ్యక్షులు ఇతర రాష్ట్రాలలో

(తరువాయి 10వ పేజీలో)

# న్యాయసంస్కరణలు – ప్రత్యామ్నాయ పరిష్కార పద్ధతులు

## సత్వర న్యాయం ముంగిట న్యాయం

**- బండారు రామ్మోహన్ రావు**

***ప్రపంచవ్యాప్తంగా సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఆయాదేశాల న్యాయవ్యవస్థ ఎలా పనిచేస్తుంది అనేది ప్రధానమైన అంశంగా మారింది. మన దేశంలో 1991 ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో అది మరింత అవసరమైంది. ఆర్థిక అభివృద్ధిరేటుకి న్యాయసంస్కరణలకి అవినాభావ సంబంధం ఉంది. పారదర్శకత జవాబుదారి తనంతో పాటు న్యాయవ్యవస్థలో మౌలిక వసతుల కల్పన కూడా కావలసి ఉంది. దేశజనాభాకు తగినట్లుగా అవసరమైనన్ని కొత్త కోర్టులు ఏర్పాటు చేయడం, న్యాయమూర్తులు, న్యాయాధికారులను నియమించడం అవసరమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానికి తగ్గ విధంగా మన కోర్టుల నిర్వహణ కూడా మారాల్సింది.***

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయింది. భారత దేశంలో న్యాయవ్యవస్థ మాత్రం ఇంకా నత్తనడకే నడుస్తుంది. బ్రిటిష్ వారి వారసత్వంగా, వచ్చిన న్యాయవ్యవస్థలో జాప్యం, ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా, దూరబారంగా మారింది. ఇవన్ని స్వతంత్ర భారతంలో కూడా మనకు అలవాటుగా మారాయి. "కోర్టుకు పోవడం కాటికి పోవడం" ఒకటేఅన్న సూక్తి అక్షరాల నిజం అవుతుంది. "సత్వర న్యాయం, ముగింట న్యాయం" నినాదంగా 1990వ దశకం నుండి ప్రారంభంమైన న్యాయ సంస్కరణలు నేటికి వాస్తవ రూపం దాల్చడం లేదు. ఈ నేపథ్యంలో భారత న్యాయవ్యవస్థ సంస్కరణలు అనే అంశంపై ఈ వ్యాసం.

తాతవేసిన కేసు మనవడిదాకా పరిష్కారం కావడం లేదు. న్యాయవ్యవస్థపై నమ్మకం లేక ప్రజలలోంచి తిరగబడ్డ వర్గాలు ప్రజాకోర్టులను ఏర్పరుస్తున్నాయి. మరో గత్యంతరం లేక ప్రజలు వాటిని ఆశ్రయిస్తున్నారు. డబ్బు ఉండి న్యాయం కొనుక్కోగల స్థితిలో ఉన్న ధనవంతులు కూడా న్యాయవ్యవస్థలో జరుగుతున్న జాప్యాన్ని భరించలేక ప్రైవేటు గూండాలని, సెటిల్‌మెంట్ చేసేవాళ్ళను ఆశ్రయించడం సర్వసాధరణమైంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు కూడా తమకు సంబంధించిన వ్యక్తిగతమైన కేసులలో "పెరటి చెట్టు మందుకు పనికిరాద"న్నట్లు తాము పని చేస్తున్న వ్యవస్థపైనే నమ్మకం లేక తీవ్రవాదులను, రౌడీలను, గూండాలని ఆశ్రయించిన సందర్భాలున్నాయి.

మన దేశంలో చట్టాలకి ఏమి కొదువలేదు. ఎటొచ్చి అవి అమలు కావడం విషయంలోనే సందేహం. వీటిని అదిగమించడానికి దశాబ్దాల తరబడి ప్రయత్నాలు జరుగుతున్నా "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందగా న్యాయసంస్కరణలు నిలుస్తున్నాయి. మహిళలు, పిల్లలు, వృద్దుల కేసులలో న్యాయస్థానాలలో తీర్పులు రావడానికి నిర్ణీత సమయాన్ని (టైమ్ బౌండ్) నిర్దేశించినా కూడా దాన్ని న్యాయస్థానాలు అతిక్రమిస్తూనే ఉన్నాయి. న్యాయ వ్యవస్థలో పెండింగ్ కేసుల సంఖ్య కన్నా కోర్టుకు రాని కేసుల సంఖ్య అంతకు10 రెట్లుఉంటుంది. అందుకే న్యాయవ్యవస్థలో ప్రత్యామ్నాయ న్యాయపరిష్కార పద్ధతి ప్రవేశ పెట్టడం జరిగింది. వాటి పని తీరు ఎలా ఉందో తెలుసుకుందాం.

ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చేలోక్ అదాలత్‌లు, (Lok Adalats) సత్వర న్యాయాన్ని అందించడానికి "ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు", (Fast Track Courts) కుటుంబ తగదాలను పరిష్కరించడానికి "ఫ్యామిలి కోర్టులు," (Family Courts) శిక్ష తగ్గింపు కోసం "ప్లీ బార్గేనింగ్" (Plea bargaining) కేసులు, ప్రత్యామ్నాయ పరిష్కార కోర్టులు (Alternative dispute resolution (ADR) ఇలా రకరకాల పద్ధతుల ద్వారా ప్రజలకు సకాలంలో న్యాయాన్ని అందించాలన్న సదుద్దేశం అచరణలో వెనకంజ వేస్తున్నది.

**లోక్‌అదాలతులు (Lok Adalats)**

ఇరుపక్షాలు ఏళ్ళ తరబడి కోర్టుకు తిరుగుతూ న్యాయం అందక

**మార్చి 31, 2010 వరకు**

**దేశంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.**

| | |
|---|---|
| 1. సుప్రీంకోర్టు | 54864 |
| 2. హైకోర్టులు | 40,60709 |
| 3 హైకోర్టు బెంచిలు | |
| 4. జిల్లా కోర్టులు | |
| 5. ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మేజస్టేట్ కోర్టులు | |
| 6. సెకండ్‌క్లాస్ మున్సిఫ్ మేజిస్టేట్ కోర్టులు | |
| 7. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు | 2,7275,953 (3–8) |
| 8. ఫ్యామిలీ కోర్టులు | |
| **మొత్తం** | **3,16,91,526** |

రాజీ చేసుకోవడానికి సరైన మార్గం లోక్‌అదాలతులలో లభిస్తుంది. 1980లో న్యాయసహాయం అందించడానికి ఏర్పడ్డ ఒక కమిటీ ద్వారా లోక్‌అదాలత్‌లు ప్రతిపాదించబడ్డాయి. దేశంలో మొట్టమొదటి లోక్‌అదాలత్ 1982లో గుజారాత్ రాష్ట్రంలోని జునాగడ్‌లో ఏర్పడింది. ప్రస్తుత న్యాయవ్యవస్థకి అదనంగా సత్వర న్యాయాన్ని అందించడానికి న్యాయవ్యవస్థలోని సాంకేతిక అంశాలను పెద్దగా పట్టించుకోకుండా సహజన్యాయాన్ని అందించేలా ఈలోక్‌అదాలతులు రూపొందించబడ్డాయి.

2001,2002లో దేశవ్యాప్తంగా 33,810 లోక్‌అదాలతులు ఉండగా, 2003,4 వరకు 43,493 లోక్‌అదాలతులు నెలకొల్పారు సంఖ్యాపరంగా లోక్‌అదాలత్‌లు పెరిగినా కేసుల పరిష్కారం విషయంలో వెనుకబడే ఉన్నాయి.

**మార్చి 31, 2010 వరకు**

**మనదేశంలో ఎన్ని కోర్టులు ఉన్నాయి.**

| | |
|---|---|
| 1. సుప్రీంకోర్టు | 1 |
| 2. హైకోర్టులు | 21 |
| 3.హైకోర్టు బెంచిలు | 13 |
| 4.జిల్లా కోర్టులు | 3150 |
| 5.ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మేజస్టేట్ కోర్టులు | 4816 |
| 6. సెకండ్‌క్లాస్ మున్సిఫ్ మేజిస్టేట్ కోర్టులు | 1964 |
| 7. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు | 1734 |
| 8. ఫ్యామిలీ కోర్టులు | 2000 |
| **మొత్తం** | **13700** |

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు (Fast Track Courts)

11వ ఆర్థిక సంఘం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను సిఫార్సు చేసింది. దానికి తగిన నిధులను కేటాయించింది. 2000 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1734 ఫాస్టట్రాక్ కోర్టులు ఎర్పడ్డాయి. 2 సంవత్సరాలకన్నా మించి పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులన్నీ ఈ కోర్టుల పరిధిలోకి తీసుకొచ్చారు. మొదట 5ఏళ్ళకి పరిమితమై ఏర్పాటు చేసిన ఈ కోర్టులు 2005 వరకు కేంద్రప్రభుత్వం కేటాయించిన గ్రాంట్‌ను సరిగ్గా వినియోగించుకోలేదు. 11వ ఆర్థిక సంఘం 2000 సంవత్సరంలో 5కోట్ల 29 లక్షల రూపాయలు మంజూరు చేసి, 4కోట్ల 33లక్షల రూపాయల నిధులు విడుదల చేసింది. 5 ఏళ్ళ తర్వాత ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇందులో 3కోట్ల 1లక్ష రూపామయులు మాత్రమే మన న్యాయవ్యవస్థ వాడుకోగల్గింది. మొదటి 5సంవత్సరాలలో ఈ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో 8లక్షల కేసులు పరిష్కారమైనాయి. 12వ ఆర్థిక సంఘం నిధులతో మరో 5ఏళ్ళ పాటు 2010 వరకు ఈ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను పొడగించారు. ఈ ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పనితీరుపట్ల జనంలో సంతృప్తి కనబడుతుంది. ఏళ్ళతరబడి తెగని కేసులను తక్కువ వాయిదాలతో వెంటవెంట పరిష్కరించే దిశగా ఈ కోర్టులు పనిచేయడం బాగుంది.

## కుటుంబ కోర్టులు (Family Courts)

1984వ సంవత్సరంలో కుటుంబకోర్టుల చట్టం అమలులోకి వచ్చింది. తల్లిదండ్రులు, కుటుంబపెద్దలు, భార్యాభర్తలు, పిల్లలు ఇతర కుటుంబసభ్యుల మధ్య వచ్చే తగాదాలకు ఈ కుటుంబకోర్టులలో పరిష్కారం లభిస్తుంది. 2005లో వచ్చిన గృహహింసచట్టం కూడా ఈ కోర్టు పరిధిలోకి వస్తుంది. ఈ కోర్టులు నడవడానికి అవసరమైన బడ్జెట్‌లో 50శాతం రాష్ట్రప్రభుత్వాలు భరించవలసి ఉండగా మరో 50 శాతం కేంద్రప్రభుత్వం భరిస్తుంది. మిగత సాంప్రదాయ న్యాయస్థానాల వలే ఈ కోర్టులలో అనవసరమైన ప్రొసీజర్ ఉండదు. న్యాయవాది అవసరం కూడా లేదు. ఒకవేళ ఉన్నా ఇద్దరికి తగువు తీర్చే పాత్ర మాత్రమే పోషించాలి. ఈ కోర్టు ఇచ్చే తీర్పులపై హైకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. కాని ఈ కోర్టులలో కూడా పెండింగ్ కేసుల బాధ తప్పడం లేదు.

## ప్రత్యామ్నాయ న్యాయపరిష్కార కోర్టులు (Alternative dispute resolution (ADR)

సాంప్రదాయ న్యాయవ్యవస్థలో వాదులు, ప్రతివాదుల మధ్యన న్యాయవాదులు చట్టంలోని అనేక పద్దతులు, నిబంధనలు అనుసరించి ఏళ్ళ తరబడి కేసులు నడిపిస్తారు. కేసు విచారణకి ముందే ఇరుపక్షాలని సంప్రదించి మధ్యవర్తిత్వం, సంప్రదింపుల ద్వారా రాజీ మార్గాన్ని అనుసరించి ఒక ఒప్పదం చేయడానికి ఈ కోర్టులలో వీలు అవుతుంది. 2000 సంవత్సరంలో సివిల్ ప్రొసిసర్ కోడ్‌లో సెక్షన్ 89 చేర్చడం ద్వారా న్యాయనిర్ణయంలో మధ్యవర్తిత్వాన్ని తప్పనిసరి చేశారు. 1940లో ఉన్న "అర్‌బిట్రేషన్ యాక్ట్‌లో" ఉన్న లోపాలను 1996లో వచ్చిన "అర్‌బిట్రేషన్ & కౌన్సిలేషన్ యాక్ట్" సవరించింది. మధ్యవర్తిత్వం ద్వారా ఇచ్చే తీర్పుకి అప్పీలు లేదు.

న్యాయవ్యవస్థలో ఎన్ని ప్రత్యామ్నాయ పద్దతులు వచ్చినా గతంలోని అలసత్వం, కక్షదారులపట్ల నిర్లక్ష్యం, సాంప్రదాయ న్యాయవ్యవస్థలో ఇంకా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. కోర్టులు ఆధునీకరణ చెందక పోవడం, అవసరమైన నిధులు అందుబాటులో లేకపోవడం, పారదర్శకత, జవాబుదారి తనం లేకపోవడం మన న్యాయవ్యవస్థలోని ప్రధాన లోపాలు. ప్రస్తుత కేంద్రన్యాయశాఖ మంత్రి వీరప్పమొయిలి అధ్యక్షతన వేసిన "రెండవ పాలన సంస్కరణల సంఘం" నివేదికలో న్యాయసంస్కరణలను

## సుప్రీం కోర్టులో న్యాయమూర్తుల ఖాళీలు

**(31-03-2010 )**

| మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య | ప్రస్తుతం పని చేస్తున్న వారు | ఖాళీలు |
|---|---|---|
| 31 | 29 | 02 |

## ఉన్నత న్యాయస్థానాలలో న్యాయమూర్తుల ఖాళీలు

**(31-03-2010 వరకు)**

| క్ర.సం | హైకోర్టు పేరు | మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య | ప్రస్తుతం పని చేస్తున్న వారు | ఖాళీలు |
|---|---|---|---|---|
| 1. | అలహాబాద్ | 160 | 76 | 84 |
| 2. | ఆంధ్రప్రదేశ్ | 49 | 33 | 16 |
| 3. | బొంబాయి (ముంబాయి) | 75 | 64 | 11 |
| 4. | కలకత్తా (కోల్‌కత) | 58 | 36 | 22 |
| 5. | ఛత్తీస్‌ఘర్ | 18 | 12 | 06 |
| 6. | ఢిల్లీ | 48 | 41 | 07 |
| 7. | గౌహతి | 24 | 20 | 04 |
| 8. | గుజరాత్ | 42 | 24 | 18 |
| 9. | హిమాచల్‌ప్రదేశ్ | 11 | 11 | 0 |
| 10. | జమ్ము & కాశ్మీర్ | 14 | 09 | 05 |
| 11. | జార్ఖండ్ | 20 | 14 | 06 |
| 12. | కర్నాటక | 50 | 40 | 10 |
| 13. | కేరళ | 38 | 31 | 07 |
| 14. | మధ్యప్రదేశ్ | 43 | 33 | 10 |
| 15. | మద్రాస్ (చెన్నై) | 60 | 54 | 06 |
| 16. | ఒరిస్సా | 22 | 16 | 06 |
| 17. | పాట్నా | 43 | 29 | 14 |
| 18. | పంజాబ్ & హర్యానా | 68 | 47 | 21 |
| 19. | రాజస్థాన్ | 40 | 27 | 13 |
| 20. | సిక్కిం | 03 | 02 | 01 |
| 21. | ఉత్తరాంచల్ | 09 | 09 | 0 |
| | **మొత్తం** | **895** | **628** | **267** |

## రాష్ట్రాలలో జిల్లా/ కిందిస్థాయి కోర్టులలో న్యాయాధికారుల ఖాళీలు

| క్ర.సం | రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం | మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య | ప్రస్తుతం పని చేస్తున్న వారు | ఖాళీలు |
|---|---|---|---|---|
| 1. | ఉత్తరప్రదేశ్ | 2184 | 1932 | 252 |
| 2. | ఆంధ్రప్రదేశ్ | 930 | 808 | 122 |
| 3ఎ. | మహారాష్ట్ర | 2056 | 1786 | 270 |
| 3బి. | గోవా | 49 | 42 | 07 |
| 3సి. | దయ్యూడామన్&సిల్వస్సా | 3 | 3 | 0 |
| 4. | పశ్చిమ బెంగాల్ అండమాన్ నికోబార్ దీవులు | 933 | 779 | 154 |
| 5. | ఛత్తీస్‌ఘర్ | 293 | 261 | 32 |
| 6. | ఢిల్లీ | 605 | 439 | 166 |
| 7. | గుజరాత్ | 1099 | 830 | 269 |
| 8ఎ. | అస్సాం | 326 | 223 | 103 |
| 8బి. | మేఘలయ | 10 | 07 | 03 |
| 8సి. | త్రిపుర | 92 | 59 | 33 |
| 8డి. | మణిపూర్ | 33 | 31 | 02 |
| 8ఇ. | నాగాలాండ్ | 27 | 26 | 01 |
| 8ఎఫ్. | మిజోరాం | 67 | 32 | 35 |
| 8జి. | అరుణాచల్‌ప్రదేశ్ | 02 | 0 | 02 |
| 9. | హిమాచల్ ప్రదేశ్ | 126 | 117 | 09 |
| 10. | జమ్ము & కాశ్మీర్ | 207 | 166 | 41 |
| 11. | జార్ఖండ్ | 546 | 400 | 146 |
| 12. | కర్నాటక | 913 | 820 | 93 |
| 13ఎ. | కేరళ | 436 | 417 | 19 |
| 13బి. | లక్షద్వీప్ | 03 | 03 | 0 |
| 14ఎ. | తమిళనాడు | 824 | 803 | 21 |
| 14బి. | పాండిచ్చేరి | 20 | 15 | 5 |
| 15. | మధ్యప్రదేశ్ | 1288 | 1122 | 166 |
| 16. | ఒరిస్సా | 491 | 449 | 42 |
| 17. | బీహార్ | 1367 | 1063 | 304 |
| 18ఎ. | పంజాబ్ | 348 | 294 | 54 |
| 18బి. | హర్యానా | 406 | 290 | 116 |
| 18సి. | చండీఘడ్ | 20 | 19 | 01 |
| 19. | రాజస్థాన్ | 896 | 720 | 176 |
| 20. | సిక్కిం | 15 | 9 | 06 |
| 21. | ఉత్తరాఖండ్ | 265 | 130 | 135 |
| | మొత్తం | **16880** | **14095** | **2785** |

సూచించింది. న్యాయవ్యవస్థలో "సత్వర న్యాయం, ముంగిట న్యాయనికి" అనుగుణంగా అనేక సూచనలు చేసింది. "గ్రామీణ న్యాయాలాయాల చట్టం" ఈ సూచనల నుండి వచ్చినదే .

## గ్రామీణ న్యాయాలాయాలు

దేశవ్యాప్తంగా ఉన్న 12వేల కోర్టులు దేశజనభా అవసరాలకు తగినట్లుగా లేవు. దీనిని అధిగమించడానికి దేశంలోగ్రామీణ న్యాయాలాయాలు ఏర్పాటు చేయాలని రెండవ పాలన సంస్కరణల సంఘం సిఫార్సు చేసింది. 2009లో "గ్రామీణ న్యాయాలాయాల చట్టం" వచ్చింది. దీని ప్రకారం దేశంలో కొత్త న్యాయాలాయాలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఏర్పడింది. 2 సంవత్సరాల వరకు శిక్షపడే క్రిమినల్ కేసులు, లక్షరూపాయల వరకు విలువగల ఆస్తి తగాదాలను ఈ కోర్టులలో పరిష్కరించబడుతాయి. జనాభా పరిమితిని నిర్ధేశించక పోయినా అవసరాలకు తగినన్ని కోర్టులని ఏర్పాటు చేసుకోవడానికి ఈ చట్టం వీలు కల్పించింది. దీనికి అవసరమైన నిధులు కేంద్రప్రభుత్వమే భరించేలా ఏర్పాటు కూడా చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపం న్యాయవ్యవస్థపై అలస్యం కొత్త కోర్టుల ఏర్పాటుకు అవరోధంగా నిలుస్తున్నాయి. దబ్బిస్తాం కోర్టులు పెట్టండని కేంద్రప్రభుత్వం చెబుతున్నా, రాష్ట్ర ప్రభుత్వాల చెవికి ఎక్కడం లేదు. మన రాష్ట్రంలో మండలానికి ఒక కోర్టు కూడా పెట్టుకొనవచ్చును. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు ఆ ప్రతిపాదనను పరిశీలించలేదు. ఒకవైపు నిధులు మురిగిపోతున్నా అవసరమైన ఏర్పాట్లు చేయడం లేదు. దీన్ని పౌరసమాజం వెలుగులోకి తీసుకురావాలి. రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి "సత్వర న్యాయం ముంగిట న్యాయం" దిశగా వత్తిడి తేవాలి.50 వేల పట్టణ జనాభాకి, 25వేల గ్రామీణ జనాభాకి ఒక్క కోర్టు చొప్పున పెట్టమని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యాలి. అప్పుడే ప్రజలకి చౌకగా అలస్యం లేకుండా ఇంటిముందట న్యాయం లభించే వీలుంటుంది. లేక పోతే " కేసు ఓడిన వాడు కోర్టులోనే ఏడిస్తే గెలిచిన వాడు ఇంటికి వెళ్ళి దుప్పటి కప్పుకొని కుమిలి కుమిలి ఏడుస్తారన్న" పాత సామెత మళ్ళీ మళ్ళీ చెప్పుకోవలసి వస్తుంది. ■

---

(7వ పేజీ తరువాయి)

మా పార్టీ ఉపశాఖలను ఏర్పాటు చేయడం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీతో పొత్తుపెట్టుకుని విజయం సాధించడమూ మనకు తెలిసిందే! అయినప్పటికీ ఆయా ప్రాంతాల ఆంధ్రులకు పార్టీ వివరాలు తెలియనేలేదు.ఇది గుర్తించాల్సిన అంశం. నగరాలలో ప్రచారం అంత సులభమూ కాదు. కాని అవసరం ఆవశ్యకతా వున్నాయికదా!

ఇటీవల అమెరికాలో ఒక రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ గారిని కలిసినప్పుడు లోక్‌సత్తా పార్టీ గురించి, జెపిగారి గురించి వారి అభిప్రాయం చెప్పమని అడిగితే జెపి పదవిని ఆశించి అధికారాన్ని కోరి పార్టీని స్థాపించలేదు. పేదలు సామాన్యుల బాగుకోసం ఒక వేదికను ఏర్పాటు చేశారు. ఆయన విధానాలకు కట్టుబడిన వారు అవినీతి విషరాజకీయాలకు విరుగుడు. ఆలోచించేవారు మార్పు కోరేవారు మంచిరాజకీయాల కోసం ఆరాటపడేవారు జెపితో అడుగులు వేయగల అవకాశం కల్పించారు. ఇది మెచ్చుకోదగిన విషయం.

ఏదో ఒక నాటికి వారి ఆశయం నెరవేరగలదు! అన్నారు. (నేను పార్టీ సభ్యురాలినని వారికి తెలియదు) ఆ మాటలు విన్నాక సంతోషం పట్టలేని నేను అప్పుడు చెప్పాననుకోండి! వారి మాటలు ఎంతటి ఉత్తేజాన్ని కలిగిస్తాయో చూడండి. ఇటువంటి వారి సలహాలు సహకారమూ పార్టీకి అవసరంగా తోచింది. అలాగే ఒక జర్నలిస్ట్ కూడా చెప్పారు. మరో రకంగా ఇదే అభిప్రాయన్ని!

ఈ మూడు సంవత్సరాలలో జరిగిన కొన్ని పొరపాట్లను కొందరి వ్యతిరేకతను పరిశీలించి లోపాలను సవరించు కుందాం. పార్టీలో కార్యకర్తల కొరత తీరడానికి పల్లెసీమలు, గ్రామాలు ఆటపట్టు. వ్యవసాయ దారులు రైతులు వీరిలో యువత ఎందరో వున్నారు. మనం ఆప్రాంతాలపై దృష్టి సారించి నట్లైతే ఫలితాలను రాబట్టగలం. ఇప్పటికే పార్టీ ఈ విధానాన్ని ఆచరించడమూ శుభపరిణామమే! ■



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్ర కార్యలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డి.వి.వి.యస్. వర్మ

# ఆస్తి పన్ను పెంచటాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన లోక్‌సత్తా

ఆస్తిపన్నును 30శాతం పెంచాలన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదన గర్హనీయం. "ఇప్పటికే వసూలు చేస్తున్న పన్నులకు తగిన సేవల్ని అందించలేకపోతున్న జీహెచ్ఎంసీ... ఇప్పుడు ఆస్తిపన్నును పెంచటంలో ఏ మాత్రం అర్థం లేదు".

భారీవర్షాల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సేవల ఘోరవైఫల్యం చూస్తే పన్ను చెల్లింపుదారులకు కార్పొరేషన్ అందిస్తున్న సేవల నాణ్యత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. నిర్వహణ, అభివృద్ధి వ్యయంలో అవకతవకల్ని సరిచేయటంతోపాటు అన్ని వాణిజ్య, నివాస ఆస్తులను పన్ను చెల్లింపు పరిధిలోనికి తీసుకొస్తే ఆస్తి పన్ను పెంచాల్సిన అవసరంలేకుండానే భారీ ఆదాయం జీహెచ్ఎంసీకి సమకూరుతుంది. కార్పొరేషన్ తన అధికారాలను, బాధ్యతలను, నిధులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వార్డు కమిటీలకు వికేంద్రీకరించాలి. సిటిజన్ చార్టర్‌ను అమలు చేసి నాణ్యమైన సేవల్ని ప్రజలకు గ్యారంటీగా అందించే ఏర్పాటు చేయాలి. ■

# సామాన్యులు చట్టసభల్లోకి ప్రవేశించలేకపోవటమే అసలు ఆందోళనకర అంశం – ఎంపీల జీతాల పెంపుపై లోక్‌సత్తా స్పందన

పార్లమెంటు సభ్యుల జీతాల పెంపులో తప్పులేదు. అయితే ఎంపీలు వారి జీతాల్ని పెంచే బిల్లును వారే ఆమోదించుకోవటం హుందాగా లేదు. "ఎన్నికైన నాయకులు తమ జేబులో నుంచి డబ్బు పెట్టి పనిచేయాలనికోవటం సరికాదు. అదేసమయంలో జీతాలు నాయకులకు ఆదాయమార్గం కాకూడదు. నిజాయితీగా అయిన ఇతర మార్గాల్లో వారు ఆదాయాన్ని సమకూర్చుకోవాలి. అయితే చట్టాలు చేసే వారు వారికే వర్తించే చట్టం చేసుకుని జీతాలు పెంచుకోవటం సమంజసం కాదు. తమ తర్వాత వచ్చే 16వ లోక్‌సభ సభ్యుల కోసం జీతాల పెంపును ప్రస్తుత 15వ లోక్‌సభ ఆమోదించటం హుందాగా ఉంటుంది... అమెరికాలో ఈ సత్సంప్రదాయం ఉండటం వల్లే అధ్యక్షుడి జీతాన్ని పెంచే బిల్లుపై ప్రెసిడెంట్ బిల్‌క్లింటన్ సంతకం చేస్తే ఆ తర్వాత వచ్చిన జార్జి బుష్ హయాం నుంచి అది అమల్లోకి వచ్చింది".

సివిల్ సర్వీసు అధికారులకు జీతాలు సవరించే పే రివిజన్ వ్యవస్థ ద్వారానే ఎంపీలకు కూడా జీతభత్యాలను సవరించే ఏర్పాటు చేయాలి. అలా చేయటం వల్ల పార్లమెంటు సభ్యుల జీతాల పెంపు కూడా నిర్ణీత కాలవ్యవధిలో ఓ సాంకేతిక ప్రక్రియలా జరిగిపోతుంది.

అయితే అసలు సమస్య జీతాల పెంపు కాదు. కోటీశ్వరులుగా ఉన్న చాలామంది ఎంపీలకు అసలు జీతాలే అక్కర్లేదు. కోట్లు ఖర్చు పెడితే తప్ప చట్టసభల్లోకి ప్రవేశించే పరిస్థితి లేదని ఆ సంపన్నుల సంఖ్యను చూస్తే అర్థమవుతోంది. సామాన్యులు రాజకీయాల్లోకి వచ్చి డబ్బుతో కాకుండా విధానాల బలంతో ఎన్నికయ్యే అవకాశం లేకపోతే మున్ముందు ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదం ఏర్పడుతుంది. మెజారిటీ ప్రజలకు ప్రాతినిధ్యం లేకపోవటంతో రాజకీయాలకు, ప్రజలకు అగాధం పెరిగిపోయి విచ్ఛిన్నకర ధోరణులు పెరిగిపోతాయి. ఈ కీలక వైఫల్యాన్ని గుర్తించి సరిచేసుకోకుండా ఎంపీల జీతాల పెంపునకే చర్చను పరిమితం చేయటం వల్ల ఒరిగేదేమీ ఉండదు. ■

# కలర్ టీవీలపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు విచారకరం

– డి.వి.వి.యస్. వర్మ

తమ రాష్ట్రంలోని 33 లక్షల కుటుంబాలకు ఉచితంగా కలర్ టీవీలను పంపిణీ చేయాలన్న తమిళనాడు నిర్ణయంలో తప్పులేదని సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు విచారకరం. ప్రజల జీవితాల్ని కాపాడటానికో, మెరుగుపరచటానికో ఉపయోగపడకుండా కేవలం వారిని ప్రలోభపెట్టటానికి మాత్రమే ఉద్దేశించిన ఇలాంటి హామీల కోసం ఖజానా డబ్బును ఉపయోగించటం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటమే. ఈరోజు కలర్ టీవీలతో ప్రారంభమై ఎన్నికల్లో గెలిచినవారు తర్వాత బంగారు నెక్లెస్‌లు వంటి ఆశల్ని చూపవచ్చు. ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటువేసే అవకాశాల్ని దెబ్బతీసే డబ్బు, మద్యం పంపిణీలతోపాటు ఇలాంటి ప్రలోభాలన్నీ ఎన్నికల కోడ్‌కు కూడా విరుద్ధం. ఎన్నికల కోడ్‌తో ముడిపడిన ఈ అంశంపై ఇలా బహిరంగంగా, ఆ తరహాలో సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యలు చేయటం బాధాకరం. ■

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి : లోక్‌సత్తా

హైదరాబాద్ సంస్థాన (తెలంగాణ) విముక్తి దినోత్సవం భారత స్వాతంత్ర్య దినోత్సవానికి కొనసాగింపే, తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో ఉంటూ విముక్తమైన మహారాష్ట్రలోని ఐదు జిల్లాల్లో, కర్ణాటకలోని మూడు జిల్లాల్లో విముక్తి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే నిజాం పాలన నుంచి విముక్తి పొంది హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైనరోజు యావత్ జాతికీ స్వాతంత్ర్యదినోత్సవమే. ఆ సందర్భాన్ని జాతీయసమైక్యతకు సంకేతంగా భావించాలి. నిజాం పాలనను అంతం చేసిన రోజున ఉత్సవాలు జరపటం మతసామరస్యాన్ని దెబ్బతీస్తుందంటూ, వీటికి దూరంగా ఉండాలని చేస్తున్న వాదనలు చరిత్రను అర్థంచేసుకోకపోవటమే. "ఇది భారతదేశాన్ని ఏకం చేసిన రోజు. దీన్ని ఎవరూ మరువకూడదు".

ఉత్సవాలు చేయాలా వద్దా అనే అంశం కన్నా, ఆనాటి జనజీవనానికి, ఈనాటి జనజీవనానికి తేడాను అర్థం చేసుకుని అందరికీ ఎదిగే అవకాశాలున్న వ్యవస్థను నిర్మించటమెలా అనే అంశంపై మనం ఎక్కువ ఆలోచించాలి. హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం, విలీనం కోసం పోరాడిన నేతల తీరును, ప్రస్తుత నేతల తీరును పరిశీలించుకుని రాజకీయాల్లో ఆధునిక రాచరికాన్ని, పెత్తందారీ వ్యవస్థను అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి. "సంస్థానాన్ని విలీనం చేసి దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ పిల్లలు ఏమయ్యారో తెలియదు. సంస్థానానికి తొలి గవర్నర్‌గా పనిచేసిన కె.ఎం మున్షీ, ఆ తర్వాత వచ్చిన వెల్లోడీ వారసులు బూర్గుల రామకృష్ణారావు పిల్లలూ చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే పనిచేయలేదు. గాంధీజీ వారసులు పదవుల కోసం వెంపర్లాడ లేదు. రాజ్‌మోహన్ గాంధీ ఎంపీ అయ్యారంటే కేవలం వ్యక్తిగత అర్హతలతోనే. కానీ ఈవేళ రాజకీయం అంటే జనహితం కోసం కాకుండా, తమ సొంత సంపాదనకు, తమ వారసులు, కుటుంబసభ్యుల ఎదుగుదలకు మార్గంగా మారిపోయింది. ఈరోజు స్వాతంత్ర్యాన్ని తాకట్టుపెడుతున్నది నక్సలైట్లు, టెర్రరిస్టులు కాదు... రాజకీయాన్ని వ్యాపారంగా చేసి వారసత్వాన్ని పెంచిపోషిస్తున్న రాజకీయ నాయకులే... ఈ దోపిడీ రాజకీయాన్ని మార్చి కొత్త రాజకీయాన్ని ప్రతిష్ఠించేందుకు తెలంగాణ విముక్తి దినోత్సవ వేడుకలు స్ఫూర్తినివ్వాలి". ■

# కనపర్తి థర్మల్ ప్లాంట్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: జేపీ

**ప్రకాశం, నాగులుప్పలపాడు :**

కనపర్తి గ్రామ పంట భూముల్లో జెన్‌కోథర్మల్ విద్యుత్ ప్లాంట్ వ్యతిరేక పోరాటంపై మీ వెంటే ఉంటానని కనపర్తి హైస్కూల్లో ఏర్పాటు చేసిన సభలో లోక్‌సత్తా పార్టీ అధినేత ఎన్.జయప్రకాష్ నారాయణ చెప్పారు. నిరుపయోగంగా ఉన్న భూముల్లో పెట్టాల్సిన ప్లాంట్‌ను రెండుపంటలు పండే భూముల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చూడడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రత్యక్షంగా సన్న,చిన్న కారు రైతులు సుమారు 10 వేల మంది, పరోక్షంగా మరో 15వేల మంది ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. ప్లాంట్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకునేంత వరకు మీ వెంట ఉండి పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు ఆధారంగా ఇలాంటి కేంద్రాలు ఏర్పాటుపై ప్రభుత్వం ముందుండడం దురదృష్టకరమన్నారు. లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ వేసి ప్రజాభిప్రాయాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. థర్మల్ కేంద్రం ఏర్పాటు చేయాలనుకుంటే నిరుపయోగంగా ఉన్న సముద్రతీరంలోని నాన్‌పిక్ భూముల్లో ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. సోంపేటలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైన సంగతి మరచిన ప్రభుత్వం ఇక్కడ థర్మల్ కేంద్రానికి నిధులు విడుదల చేయాలని భావిస్తుండడం చూస్తుంటే... రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల వైపా, ప్రజల సంక్షేమం వైపా అన్నది అర్థంకావడం లేదన్నారు. సభలో జెన్‌కో వ్యతిరేకపోరాట కమిటీ నాయకులు ముప్పవరపు వీరయ్యచౌదరి, జె.జయంతిబాబు, రైతులు ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ■

## 'ప్రకాశం' పురిటి గడ్డను సందర్శించిన జేపీ

టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టిన గడ్డ వినోదరాయిని పాలెంన్ని సందర్శించారు. గ్రామ హైస్కూల్లో ఉన్న ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం చీర్వానుప్పలపాడులో ఇటీవల లైలా తుఫానుకు దెబ్బతిన్న కాలనీలను సందర్శించారు. మద్దిరాలపాడు శ్రీజి.కాలేజీ విద్యార్థులతో భవిష్యత్ రాజకీయాలపై చర్చించారు. తొలుత అమ్మనబ్రోలు గ్రామంలో జేపీకి ఘనస్వాగతం లభించింది. వినోదరా యినిపాలెం, దాసరివారిపాలెం మీదుగా కనపర్తి చేరుకున్నారు.

# ఎమ్మార్ నిందితులపై అవినీతి నిరోధక చట్టం ప్రయోగించండి

ఎమ్మార్ ప్రాపర్టీస్ భూముల వ్యవహారం మొత్తంలో అధికార దుర్వినియోగం జరిగినట్టు స్పష్టంగా కన్పిస్తోంది. ఇందులో ప్రమేయమున్న వారందరినీ అవినీతి నిరోధక చట్టం కింద విచారించాలి. ఎమ్మార్ లావాదేవీల్లో పెద్దగా డబ్బు ప్రమేయం కన్పించదు. కానీ భారీగా ఖరీదైన ఆస్తులు చేతులు మారాయి. ఇందులో అధికారులతోపాటు పలువురు రాజకీయనేతల పాత్ర ఉన్నట్టు స్పష్టమవుతోంది. వీటితో సంబంధమున్నవారందరినీ అవినీతి నిరోధక చట్టం కింద విచారిస్తే తప్ప నల్ల డబ్బు వాస్తవాలు బైటికి రావు.

ఎమ్మార్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ అవసరం., అయితే ఆ తతంగమంతా పూర్తవటానికి చాలా సమయం పడుతుంది కాబట్టి ఈలోగా దోషులు తప్పించుకోకుండా, ప్రజాధనం లూటీ కాకుండా తక్షణం అవినీతి నిరోధక చట్టం కింద వెంటనే విచారణ ప్రారంభించాలి. అక్రమ లావాదేవీలకు పాల్పడ్డవారిపై చర్యలతోపాటు ఆస్తులను జప్తుచేసేందుకు ప్రభుత్వం తన సర్వాధికారాల్ని వినియోగించాలి. దోషులు ప్రజాప్రతినిధులైతే వారి ఆస్తుల జప్తునకు వీలుగా వారిని కూడా ప్రజాసేవకుల పరిధిలోకి తెచ్చేందుకు అవినీతి నిరోధక చట్టాన్ని సవరించాలి. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) విషయంలో కావచ్చు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) విషయంలో కావచ్చు... రాష్ట్రప్రయోజనాలను పణంగా పెట్టి 'కొద్దిమంది ఎంపిక చేసుకున్న వ్యక్తుల్ని' కోట్లకు పడగలెత్తేలా చేసే తీరులో పాలకుల వ్యవహారశైలి ఉంది.. ఏ ప్రాతిపదికన ఆ సంస్థలు తమ ఖాతాదారులుగా ఎంచుకున్న వారి నుంచి వచ్చే ఆదాయవాటాల్ని, లాభాల్ని తగ్గించుకుంటున్నాయో ప్రభుత్వానికే ఎరుక. ఈ గుట్టుమట్లు ప్రజలకు తెలియాల్సిన సమయం ఆసన్నమైంది. ఎంజీఎఫ్‌తో ఒప్పందం సహా ఎమ్మార్‌పై క్షుణ్ణంగా దర్యాప్తు చేసి దోషులపై కఠినచర్యలతోపాటు ఏపీఐఐసీని సమూలంగా ప్రక్షాళన చేయాలి. ■

# యూరియా నిల్వల్ని తక్షణం మెట్టప్రాంతాలకు మళ్లించాలి : లోక్‌సత్తా డిమాండ్

- **"భూసార పరీక్షలు చేపట్టటం, యూరియా సబ్సిడీని నేరుగా ఇవ్వటం ద్వారా ఎరువుల వాడకాన్ని హేతుబద్ధీకరించాలి"**
- **అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులతో కుమ్మక్కయిన అధికారులపై చర్య తీసుకోవాలి**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా నిల్వల్ని వెంటనే మెట్టప్రాంతాలకు, ముఖ్యంగా మొక్కజొన్న పండించే ప్రాంతాలకు మళ్లించాలి. నాట్లు దశలో ఉన్న వరిపంటకు మున్ముందు కొరత తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన నివారణ చర్యల్ని చేపట్టాలి. వర్షాలు సమృద్ధిగా పడటంతో సాగు విస్తీర్ణం పెరుగుతుందన్న ముందుచూపు లేకుండా వ్యవహరించటంతోపాటు ఉన్న ఎరువుల పంపిణీలో కూడా ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా ప్రభుత్వం వ్యవహరించకపోవటం వల్లే ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి లాఠీ దెబ్బలు తినాల్సి వస్తోంది. మెట్టపంటలు సాగుచేస్తున్న మెదక్ జిల్లాలో ఈ నెల 12,682 టన్నుల యూరియా అవసరమైతే, ఇంతవరకూ 200 టన్నులు కూడా సరఫరా చేయలేదు. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అక్రమ నిల్వలు, బస్తాకు రూ.100 బ్లాక్ మార్కెటింగ్, కల్తీలు, మిశ్రమ ఎరువులను అంటగట్టటం వంటి వ్యాపార మోసాలకు రైతులు నిస్సహాయంగా బలవుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులతో కుమ్మక్కయిన అధికారులు మొక్కుబడిగా కేసులు నమోదు చేయటం, ఆ తర్వాత గాలికొదిలేయటం ఆనవాయితీగా మారింది. ఎరువుల సరఫరాపై కనీస సమాచారాన్నందించే పరిస్థితి కూడా లేదు. బడికెళ్లాల్సిన పిల్లలు సైతం ఎరువుల కోసం క్యూల్లో నిలబడటం సిగ్గుచేటు.

అక్రమనిల్వలు, బ్లాక్‌మార్కెట్‌పై కొరడా ఝుళిపించాలి. మిశ్రమ ఎరువుల కంపెనీలకు యూరియా సరఫరాను తక్షణం నిలుపుచేయాలి. దాంతోపాటు ఎరువుల వాడకాన్ని హేతుబద్ధీకరించి, సరఫరాతో సమతుల్యత ఉండేలా పటిష్ట విధానాన్ని అమలు చేయాలి. "ప్రభుత్వం ఇంతవరకూ భూసార పరీక్షల్ని నిర్వహించి రైతులకు తగిన సాంకేతిక సమాచారాన్నిచ్చే వ్యవస్థను అమలు చేయకపోవటం వల్ల యూరియా, ఫాస్పేటు, పొటాషియంతోపాటు జింక్, మెగ్నీషియం లాంటి సూక్ష్మపోషకాలను మితిమీరి వినియోగించే ధోరణి పెరుగుతోంది. దీనివల్ల కూడా ఎరువులకు అవసరానికి మించిన డిమాండ్ ఏర్పడుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రసాయన ఎరువుల వాడకం లేకుండా అధిక ఉత్పత్తులు సాధించే అవకాశం లేదు. అయితే ఏ నేలకు ఏ ఎరువు, ఏ మోతాదులో ఉపయోగించాలో తెలిపేందుకు భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు తెలియచేసేందుకు, కావలసిన ఇతర సాంకేతిక సమాచారం అందించేందుకు ప్రతి 3,000 ఎకరాలకు అగ్రిక్లినిక్‌ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఎరువుల వాడకం తగ్గుతుంది. దాంతోపాటు యూరియాకిచ్చే సబ్సిడీని (ప్రతి బస్తాకు సుమారు రూ.380) నేరుగా రైతుకే ఇస్తే ఎరువుల కొరతను అరికట్టి కొంతమేరైనా రైతులకు భరోసా ఇవ్వగలం". ■

## గనులు, ఖనిజాలపై పార్లమెంటులో బిల్లుకు ముందే ప్రజాభిప్రాయ సేకరణ –లోక్‌సత్తా డిమాండ్

కేంద్రప్రభుత్వం కసరత్తు చేస్తున్న గనులు, ఖనిజాల బిల్లు (2010)ను పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి. గిరిజన ప్రాంతాల్లో తీవ్ర వ్యతిరేకత వస్తున్న దృష్ట్యా అక్కడ తవ్వకాలు జరిపే సందర్భంలో గిరిజనులకు ఆదాయంలో వాటా ఇస్తామని, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు మొక్కుబడిగా ఉన్నాయి. స్థానికులు, ఆందోళనలు చేస్తున్న ప్రజాసంఘాల అభిప్రాయం తీసుకుని వాటిని క్రోడీకరించి చేర్చాకే బిల్లుకు తుదిరూపం ఇవ్వాలి. వారికి లాభాల్లో వాటాతోపాటు న్యాయబద్ధ పరిహారం, ఉపాధి లభించాల్సి వుంది. పర్యావరణానికి శాస్త్రీయమైనరీతిలో హామీ లభించాల్సి వుంది.

గనుల తవ్వకాల వల్ల కేవలం భూములు కోల్పోయినవారే కాకుండా అక్కడ సాధారణ నివాసితులు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నారు. అందువల్ల లోతైన రీతిలో సమస్యను అర్థం చేసుకుని నిర్వాసితులైన వారందరికీ సరైన పరిహారం చెల్లించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఆస్తులు లేకుండా ఆ ప్రాంతాన్ని ఖాళీచేయాల్సి వస్తే నిర్వాసితుల పరిస్థితి దయనీయంగా ఉండబట్టే గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉధృతంగా వస్తున్నాయి. వారికి కూడా పరిహారం చెల్లించటంతోపాటు అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలి. వారి కుటుంబాలకు జీవనభద్రతను కల్పించాల్సి వుంది.

మరోవైపు, గనులు, ఖనిజాల తవ్వకాలను ప్రైవేటు కంపెనీలు విపరీత లాభాలు ఆర్జించేరీతిలో ధారాదత్తం చేయటం ఆనవాయితీగా మారింది. జాతీయ సంపదను కొల్లగొట్టే విధానాలకు సర్కారు స్వస్తిచెప్పాలి. ఎడాపెడా ప్రైవేటు పందేరాలకు, తవ్వకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా కొత్త చట్టం పటిష్ఠంగా రూపొందించాల్సి ఉంది. "ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవటంతోపాటు గనుల కేటాయింపులో జాతీయ ప్రయోజనాలను, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలి". ■

# విశాఖ జిల్లాలో విద్యార్థి సత్తా ప్రారంభం

**- కె. విజయభాస్కర్**

విశాఖ అర్బన్ జిల్లాలో విద్యార్థిసత్తా శాఖలు ప్రారంభమయ్యాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ ఆంధ్ర మెడికల్ కాలేజ్, జివిపి ఇంజనీరింగ్ కాలేజ్, రఘు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, గౌతమ్ ఇంజనీరింగ్ కాలేజ్‌లలో వారం రోజుల వ్యవధిలోనే విద్యార్థులతో టీమ్‌ల ఏర్పాటు చేశాము.

మనం చేపట్టిన పరిమిత స్థాయి పోస్టర్ ప్రచారానికి స్పందన బాగా వచ్చింది. వివిధ కళాశాలల నుంచి దాదాపు 15 మంది కొత్త విద్యార్థులు మనల్ని సంప్రదించి విద్యార్థి సత్తా సభ్యులుగా చేరారు. చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ....అమీర్ ఇంజనీరింగ్ కాలేజ్, యిన్ ది కాలేజీల నుంచి కూడా విద్యార్థులు మనల్ని సంప్రదించారు.

ఆగస్టు 15 వ తేదీ జిల్లా సమావేశంలో పోస్టర్ క్యాంపెయిన్ ని పెద్ద ఎత్తున చేపట్టాలని, తద్వారా ఎక్కువ కాలేజీల నుంచి ఎక్కువ మంది విద్యార్థులను విద్యార్థిసత్తా సభ్యులుగా చేర్చుకోవచ్చుని తీర్మానం చేయడం జరిగింది.

ఇప్పటి వరకు కలిసిన విద్యార్థులలో ఎక్కువ మంది లోక్‌సత్తా ఉద్యమం దేశం దాని సమస్యలు, పరిష్కారాలపై ప్రతిపాదించిన విషయ పరిజ్ఞానాన్ని తాము తెలుసుకోవడం ముఖ్యమని, అటువంటి పరిజ్ఞానం ఉన్నప్పుడే వివిధ అంశాలపై విద్యార్థులతో అర్థవంతమైన చర్యలు చేయగలమని అభిప్రాయపడ్డారు. లోక్‌సత్తా ఉద్యమం 1. అవినీతి 2. ప్రజారోగ్యం 3. పాలనా సంస్కరణలు 4. విద్యా సంస్కరణలు 5. న్యాయవ్యవస్థ సంస్కరణలు 6. పోలీస్ వ్యవస్థ సంస్కరణలు 7. స్థానిక ప్రభుత్వాలు – అభివృద్ధి వికేంద్రీకరణ 8. ప్రజాస్వామ్యం అనే అంశాలపై తయారు చేసిన సాహిత్యాన్ని వీడియోలను విద్యార్థులకు ఒక కోర్సు రూపంలో అందుబాటులోకి తేవాలని తీర్మానించడం జరిగింది. కాలేజీలలో విద్యార్థులతో ఆర్‌టిగ్రూప్స్. గవర్నెన్స్, స్టడీ గ్రూప్స్, ఎన్విరాన్‌మెంట్ గ్రూప్స్, ఓటర్ రిజిస్ట్రేషన్ గ్రూప్స్, డిబేట్ క్లబ్‌లు, ఫిల్మ్‌క్లబ్‌లు సోషల్ వర్క్ గ్రూప్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది.

పోస్టర్ క్యాంపెయిన్‌ని ఆగస్టు 22 కల్లా ముగించి 25 కాలేజీలలో టీమ్స్ ఏర్పాటు చేయాలని, తద్వారా పూర్తిస్థాయి అర్బన్ జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చునని విద్యార్థిసత్తా జిల్లా ఇన్‌ఛార్జ్‌ గా నియమింపబడ్డ శ్రీ జగన్నాథ శర్మ పేర్కొన్నారు. వచ్చే రెండు నెలల్లో 20 మంది విద్యార్థుల బృందాన్ని తయారు చేసుకోవాలని, అందులోనూఎక్కువ మందిని శిక్షణ ద్వారా నాయకులుగా తయారు చేసుకోవాలని, అటువంటి సంస్థాగత ప్రాతిపదిక ఉన్నప్పుడే ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షించినా నిలబెట్టుకోగలుగుతామని విద్యార్థిసత్తా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అయిన కె. విజయభాస్కర్ సూచించారు.

శ్రీ జగన్నాథశర్మ, ప్రసాద్, రామ్ శశిధర్, కిరణ్ కుమార్‌లతో అర్బన్ జిల్లా టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. వీరిలో శ్రీ శర్మను జిల్లా ఇన్‌ఛార్జ్‌గా, శ్రీ కిరణ్ కుమార్‌ని టీమ్స్ ఇన్‌ఛార్జ్‌గా నియమించడం జరిగింది. విశాఖ రూరల్ జిల్లాలో ఇంకా కార్యక్రమాలు మొదలుకావాల్సి ఉంది. అర్బన్ టీమ్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేసేలా నిర్ణయించడం జరిగింది. మొత్తంగా చూస్తే విశాఖ అనుభవం విద్యార్థులలో మనకు ఉన్న ఆదరణను విశదపరిచింది.

# ప్రజా ధర్నా జిల్లాల సమాచారం

**సరిగ్గా 24 ఏళ్ల క్రితం ఇదే జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసి, విధుల్లో భాగంగా ఈ కార్యాలయానికి వచ్చా. అదే జిల్లాల అదే పురపాలక కార్యాలయం ఎదుట నేడు ధర్నాకు కూర్చొవాల్సి వచ్చింది. ఏదో పత్రికల్లో ప్రచారానికి కాదు. ఓట్ల కోసం అంతకంటే కాదు. ఆర్భాటం చేస్తూ జనం కళ్లలో పడాలనీ కాదు... స్థానిక ప్రభుత్వాలకు అధికారం రావాలి. అవినీతి అంతం కావాలి. నాయకులకు కనువిప్పు కలగాలి. అందుకే తొలి పోరుకు ఒంగోలును వేదికగా ఎంచుకున్నా... అంటూ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ఉద్వేగభరితంగా చెప్పారు.**



**మున్సిపల్ ఎన్నికలపై నోరు విప్పని ప్రభుత్వం**

**ప్రకాశం, ఒంగోలు :** ఐదేళ్లకొకసారి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు క్రమం తప్పకుండా నిర్వహిస్తుండగా... మరో నెలలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం ముగుస్తున్నా ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నోరు విప్పడం లేదని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని, చైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిపించాలని, వార్డు కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండు చేస్తూ లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో జేపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబరు 28వ తేదీతో వీటి పదవీ కాలం ముగుస్తుందన్నారు. అయినప్పటికీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడాన్ని తప్పుపట్టారు. ఎన్నికలను వాయిదా వేయడమంటే రాజ్యాంగాన్ని చిత్తుకాగితంతో సమానంగా చూడడమేనన్నారు. రాజ్యంగంలోని 73, 74 సవరణలను అనుసరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణలో బ్రిటీషర్లకు ఉన్న జ్ఞానం కూడా మన పాలకులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఒక పార్టీకి చెందిన కౌన్సిలర్లకే మెజార్టీ ఉన్నప్పుడు.. పదవీ కాలాన్ని ఇద్దరేసి చొప్పున ఎందుకు పంచుకుంటున్నారని ప్రశ్నించారు. కేవలం ప్రజాధనాన్ని సమానంగా దోచుకుతినే కుట్రలో భాగంగానే ఈ వ్యవహారం సాగుతోందని చెప్పారు. దీనికి తెరపడాలంటే చైర్మన్ల ఎంపిక కూడా ప్రత్యక్షంగా జరపాలని డిమాండ్ చేశారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అని అన్ని పార్టీలూ చెబుతున్నప్పటికీ... ఆచరణలో ఎన్ని సీట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలకు నిధులు, విధులు అప్పగించాలని కేంద్రం ఒక నివేదిక తయారు చేసి పంపితే రాష్ట్ర ప్రభుత్వాలు దానికి బూజు పట్టించాయని విమర్శించారు. అధికార వికేంద్రికరణ చేసిన స్థానిక సంస్థలకే పరిపాలన బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. అవినీతి జరిగితే శిక్షించడానికి ప్రతి జిల్లాకు స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయవాదిని నియమించాలని, తప్పుచేసినట్లు తేలితే పదవి పీకేసి జైల్లో పెట్టాలని సూచించారు. జనం డబ్బు జనం కోసం జనం చేతుల మీదుగా ఖర్చు చేస్తే మౌలిక వసతులు సమకూరుతాయన్నదే లోక్‌సత్తా సిద్ధాంతమని చెప్పారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఉజ్వలంగా ఎదిగిన జిల్లా కేంద్రంలో నేటికీ డంపింగ్ యార్డ్ లేకపోవడం సిగ్గుచేటన్నారు. అదే మున్సిపాలిటీకి విధులు, నిధులు ఉంటే ఈ పరిస్థితి దాపురించేదా అని ప్రశ్నించారు. ఎన్నికలు లేకపోతే మీరు బతకలేరు. మీకు దక్షత ఉందని, మీరేదో తెలివి కలిగిన వారని, గొప్పవారని ప్రజలు గెలిపిస్తున్నారు. ఎలాగోలా ప్రజల మద్దతు పొందిన మిమ్మల్ని గౌరవిస్తున్నాము. ఎన్నికలు లేకపోతే మీరు బతకలేరని, మీలో 80 శాతం మంది కనీసం గుమస్తా ఉద్యోగాలకు కూడా పనికిరారని ఎద్దేవా చేశారు. అలాగే చట్టం అమలు చేస్తే 70 శాతం మంది రాజకీయ నాయకులు జైలుల్లో ఉండాల్సి ఉంటుందన్నారు. ఇది ఎవ్వడబ్బ సొత్తు కాదని తెల్లవాడి పాలనలో కూడా స్థానిక సంస్థలకు ప్రాధాన్యతనిస్తే నేటి పాలకులు వాటిని విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 97 మునిసిపాలిటీలకు, 14 కార్పొరేషన్‌లకు సెప్టెంబరు 29తో గడువు ముగిస్తున్నప్పటికీ ఇంత వరకు ఎన్నికలు ప్రక్రియకు మొదలుపెట్టిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలు నిర్వహించడంలో ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రజా పాలన ప్రజల చేతుల్లో ఉండాలన్నారు. ఒంగోలులో చేపట్టిన ప్రజాఉద్యమం రాష్ట్రంలో, దేశంలో స్థానిక సంస్థల బలోపేతానికి పునాది కావాలని, ఆ విధంగా లోక్‌సత్తా కార్యక్రమాలు నిర్వహిస్తామని జేపీ వెల్లడించారు. చిత్తరంజన్, సుభాష్ చంద్రబోస్‌లా ప్రజల పక్షాన పనిచేసే శక్తి లోక్‌సత్తా పార్టీకే ఉందన్నారు. అవినీతి అంతం కావాలని,

అధికారం ప్రజల చేతుల్లోకి రావాలని, యువతకు ఉపాధి దొరకాలని ఇలాంటి వాటి కోసం అందరూ పార్టీ రహితంగా ఉమ్మడి పోరాటం చేసేందుకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు కూడా విజ్ఞులై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు, డాక్టర్ రాధాదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లు శివరమేష్ రెడ్డి పాల్గొన్నారు.





## అవినీతి నిరోధక చట్టానికి జాతీయస్థాయి ఉద్యమం

**ప్రకాశం, ఒంగోలు :** అవినీతి నిరోధక చట్టం తీసుకొచ్చేందుకు జాతీయస్థాయిలో అన్ని పార్టీలను కలుపుకొని ఉద్యమం చేయనున్నట్లు జయప్రకాష్ నారాయణ తెలిపారు. రాష్ట్రం, దేశంలో అవినీతికి హద్దు లేకుండా పోతోందని, ప్రజలకు సేవ చేస్తామని రాజకీయాల్లోకి వచ్చే నేతలంతా ప్రజల సొమ్మును మింగేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతిని అరికట్టాలంటే చట్టం చేయాల్సిందేనని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలన్నీ సారా పార్టీలుగా మారిపోయాయని విమర్శించారు. ప్రజలను మద్యం మత్తులో దింపి ఓట్లు వేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ విషసంస్కృతి ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలన్నింటికి సాంప్రదాయంగా మారిపోయిందని ఆక్షేపించారు. ప్రజల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని సూచించారు. ప్రజాస్వామ్యంలో పౌర హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తోన్న రాజకీయ పార్టీలకు చరమగీతం పాడేలా లోక్‌సత్తా అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. ప్రజల్లోనూ చైతన్యం తీసుకొచ్చేందుకు లోక్‌సత్తా పార్టీ నేతలు పూనుకోవాలని, బలమైన శక్తిగా లోక్‌సత్తా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పురపాలక ఎన్నికల్లో నిజాయితీగా పోటీ చేసే లక్ష్యంగా లోక్‌సత్తా ముందుకు వెళుతుందని చెప్పారు. ప్రజలే న్యాయమైన పాలన చేసేలా సమాజం మార్పుచెందాలని, దీనికోసం పార్టీ నేతలు సిద్ధం కావాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమం కోసం మహాత్మా గాంధీ దేశ వ్యాప్తంగా పర్యటిస్తే రూ.20 లక్షలు ఖర్చు కాలేదు. కాని నేడు ఓ యువనాయకుడి యాత్రకు ఒక్కో ప్రాంతం నుంచి 3 వేల మందికి డబ్బులిచ్చి తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశాన్ని ప్రేమించి పేదరిక నిర్మూలనకు కృషి చేయాలనే నేతలు కరువయ్యారన్నారు. పురపాలక సంఘాల్లోనూ సమగ్రమైన పాలన జరిగితే ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. ఒక్కో పట్టణానికి రూ.50 నుంచి రూ.100 కోట్లు ఖర్చు చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తే పది వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. పట్టణాల అభివృద్ధికి నిధులు కేటయించాలని ఆయన కోరారు. పార్టీ అన్ని విధాలా బలోపేతం చెంది త్వరలో పాలన సాగించనుందన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీధర్ జిల్లా అధ్యక్షుడు అల్లు శివరమేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నకుమారి, ఉపాధ్యక్షులు ఎండీ రఫీఅహ్మద్, మహిళా సత్తా అధ్యక్షురాలు శారద, నేతలు, కార్యదర్శులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నకుమారి జయప్రకాష్ నారాయణకు రాఖీ కట్టి ఆనందం పంచుకున్నారు.

## అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి

**లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ**

- **నాడు రూ.42 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు నీరు**
- **నేడు రూ.500 కోట్లతో ఒక్క ఎకరాకు అందని పరిస్థితి**
- **చిన్న పట్టణాల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు**

**ఒంగోలు టౌటౌన్ :** అధికార వికేంద్రీకరణ, చట్టబద్ధపాలన, అవినీతిని అంతం చేయడం ద్వారా ప్రజాపాలనను సాధించవచ్చునని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు ఎన్. జయప్రకాష్ నారాయణ అన్నారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిజాయితీ పరులైన నాయకులతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 25న స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అల్లు శివరమేష్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ సంప్రదాయ రాజకీయ పార్టీలంటే సారా పార్టీలేనని అన్నారు. వీటి వల్ల దేశం బాగుపడదన్నారు. గతిలేకే వీరికి ప్రజలు ఓట్లు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

లోక్‌సత్తా పార్టీ అవినీతిని పూర్తిగా అంతమొందించలేక పోయినా, అదుపు చేయగలదని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. రాబోయే

**(తరువాయి 21 పేజీలో...)**

## 'జనరాజకీయ' వేత్త జయప్రకాష్ నారాయణ్

# జీవితం - మహాకార్యం



***స్వాతంత్ర్యపోరాట స్ఫూర్తి ఇంకా కొనసాగుతున్న రోజు లవి... 1956, జనవరి 14న కృష్ణాజిల్లా విజయవాడలో ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో నాగబైరవ జయప్రకాష్ నారాయణ్ జన్మించారు. తల్లిదండ్రులు బాల కోటమ్మ, వెంకటేశ్వరరావు. గొడవర్రు గ్రామంలో చదువు అనంతరం జయప్రకాష్ నారాయణ్ విజయవాడ లయోలా కాలేజీలో చేరారు. తర్వాత 1972లో గుంటూరు మెడికల్ కాలేజీలో చేరారు. దేశ రాజకీయాల్నే కాక యువ జయ ప్రకాష్ జీవితాన్ని కూడా మలుపు తిప్పిన సంవత్సరాలవి. చాలామంది విద్యావంతులైన యాంగ్రీ యంగ్‌మెన్‌లాగే జయప్రకాష్ మనసు కూడా వ్యవస్థలోని దోపిడీ పట్ల ఉడికిపోయింది. అయితే మిగిలినవారిలోలాగా అది పైపైన ఉద్రే కంలా ఆయనలో చల్లారలేదు. ఎందుకీ అన్యాయం? దీనికి పరిష్కారం లేదా? ఇందుకోసమేనా మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్నది? అని మథన పడుతుండేవారు. నిజాయితీ, నిర్భీతితో నిండివుండడంతో ఆయన భావాలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేవి. దేశ సామాజిక, రాజకీయాంశాలపై జరిగే అంతర్ కళాశాలల చర్చా పోటీల్లో ఆయనే ఎప్పుడూ విజేత.***

ఎమర్జెన్సీ కాలం నుంచి జయప్రకాష్ మనసులో ఉన్న తిరుగుబాటు భావాలు ఆ సమయంలో ఇంకా పదునెక్కాయి. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా విప్లవం నడిపి ఇందిరా గాంధీని గద్దెదించిన లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ పేరునే తల్లిదండ్రులు ఆయనకు పెట్టటం యాదృచ్ఛికం. జనతా ప్రభుత్వం అంత:కలహాలతో పతనమవుతున్న నేపథ్యంలో వ్యవస్థలో మార్పు కోసం ఏదోఒకటి చేయాలని బలంగా భావిస్తున్న క్రమంలో ఆయన సివిల్ సర్వీసెస్ వైపు దృష్టి మళ్లించారు. టాపర్‌గా 1980లో ఇండియన్ అడ్మిని స్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్)లో చేరారు. మంచిని మంచిగా, చెడును చెడుగా చూడగల నిష్పాక్షికత, ప్రజల విజ్ఞత పట్ల చెదరని విశ్వాసం ఆయనను సాహసోపేతంగా మహా కార్యాల దిశగా ప్రేరేపించాయి, రోల్‌మోడల్‌గా నిలిపాయి, జనరాజకీయవేత్తగా మలిచాయి.

**అడుగుపెట్టిన చోటల్లా సంక్షేమమే!**

తన పదహారేళ్ల ఐఏఎస్ కెరీర్‌లో జయప్రకాష్ నారాయణ్ నభూతో అనే రీతిలో అనేక విజయాల్ని చవిచూశారు. జేపీగా ప్రజల్లో చిరపరిచితులయ్యారు. జాయింట్ కలెక్టర్ నుంచి ముఖ్యమంత్రి, గవర్నర్ కార్యదర్శి దాకా అనేక హోదాల్లో అసమాన నాయకత్వ లక్షణాలతో పనిచేసిన జేపీ ఎక్కడ అడుగుపెట్టినా సంక్షేమం వెల్లివిరిసింది. ఏ పదవిలో ఉన్నా ఎప్పుడైనా సామాన్యులు తనని కలుసుకునే ఏర్పాటుచేసిన తొలి ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ్. ప్రకాశం, తూర్పు గోదావరి జిల్లాల్లో డాక్టర్ జేపీ సాధించిన ఘనత గురించి ఇప్పటికీ అక్కడి రైతులు, సామాన్య ప్రజలు గొప్పగా చెప్పుకుంటారు. ప్రకాశం జిల్లాలో రైతుల్ని మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల వైపు పెద్దఎత్తున మళ్లించటం ఆయన సాధించిన ఘనవిజయం. ఫలితంగా రెండున్నరేళ్లలో 453 మైనర్ ఇరిగేషన్ పథకాలు, 2800 ఉపరితల బోరు బావులు, 70 మళ్లింపు పథకాలు రూపు దిద్దుకున్నాయి. వీటిలో చాలావరకూ జేపీ హయాంలోనే పూర్త య్యాయి. వీటివల్ల సుమారు 2,00,000 ఎకరాలకు సాగునీటి సదుపాయం

**THE LEADER**
***for empowering people***

కలిగింది. లక్షకి పైగా రైతు కుటుంబాలు లాభ పడ్డాయి. దీనికోసం ఖర్చయ్యింది ఎకరాకు రూ.2,000 మాత్రమే. ఇన్నేళ్లయినా ఆనాటి పథకాలు ఇప్పటికీ విజయ వంతంగా నడుస్తున్నాయి. **సర్ ఆర్థర్ కాటన్ తర్వాత అంత సాధారణ వ్యయంతో అంత పెద్దఎత్తున సాగునీటి సౌకర్యం కలిగించిన వ్యక్తి భారతదేశంలో ఇంకొకరు లేరు.** అలాగే ఎన్నో వ్యయప్రయాసలకోర్చి జేపీ గోదావరి డెల్టాలో మురుగుకాల్వ వ్యవస్థను ప్రక్షాళన కార్యక్రమం చేపట్టారు. తర్వాత తుపాను పునర్నిర్మాణ పథకంగా ఇది పెద్దఎత్తున విజయవంతమైంది.

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలిప్పించటం జేపీ కెరీర్‌లో మరో చెప్పుకోదగిన ప్రజాసంక్షేమ విజయం. స్టీల్‌ప్లాంట్ నిర్మాణం వల్ల స్థలాలు కోల్పోయినవారికి ఆయన జీవన భద్రతతో కూడిన పునరావాసం కల్పించారు. ఇళ్లు, ప్లాంట్‌లో ఉద్యోగాలు అందేలా చూశారు. రాత్రింబవళ్లు శ్రమించి, ప్రభుత్వంలో గుమస్తా దగ్గర్నుంచి ముఖ్యమంత్రి దాకా అందర్నీ స్వయంగా ఒప్పించి 8000మంది యువతకు సంవత్సరకాలం ప్రత్యేక శిక్షణను జేపీ అందించారు. కేవలం ఆయన పట్టుదలే వేల కుటుంబాలకు అక్కడ శాశ్వత జీవనోపాధినిచ్చింది.

కాకినాడ పోర్టు ప్రాంతం అభివృద్ధి, రుణ సహకార రంగ పునరుద్ధరణ, సభ్యులకే పూర్తి అధికారాన్నిచ్చే 1995నాటి సహకార చట్టం, హైదరాబాద్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్కు అభివృద్ధి, పోర్టు నగరాల అభివృద్ధి, విద్యుత్‌రంగ సంస్కరణకు కొత్త విధానాన్ని రూపొందించటం, ఎంటర్‌ప్రెన్యూర్‌లకు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ల సారథ్యం, సాగునీటి యాజమాన్యంలో రైతులను భాగస్వాములను చేయటం, ప్రభుత్వరంగ సంస్థల పునర్నిర్మాణం, పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రుల సాధికారికతకు చట్టం చేయటం వంటివి తన ప్రభుత్వ సర్వీసులో జేపీ సాధించిన కొన్ని గణనీయ విజయాలు. జాయింట్ కలెక్టర్‌గా, కలెక్టర్, రాష్ట్ర సహకార బ్యాంకు, పారిశ్రామిక మౌలికవసతుల సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా, గవర్నర్, ముఖ్యమంత్రికి కార్యదర్శిగా వివిధ హోదాల్లో ఆయన సేవలందించారు.

**పదవీ త్యాగం**

జేపీ రాజీనామా ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. వ్యవస్థలో మార్పు కోసం అంత పెద్ద ఉద్యోగాన్ని, సుఖమయ జీవితాన్ని వదిలేసి రావటమా అని సర్వత్రా చర్చ జరిగింది. ఈ కాలంలో కూడా ఇలాంటి త్యాగాలు ఉంటాయా అని విస్తుపోయారు. కొందరిలో అనుమానాలు కూడా వ్యక్తమ య్యాయి. అయితే ఇలాంటి సందర్భం ఒకటి తన జీవితంలో ఎప్పుడోకప్పుడు తప్పదు అని జేపీ 1984లోనే అనుకున్నారని తెలుసుకున్నాక వారి సంభ్రమాశ్చర్యాలు, అనుమానాలు ఆరాధనగా మారాయి. 'ఐఏఎస్ నా లక్ష్యం కాదు. ఏ క్షణానైనా నా ఉద్యోగానికి రాజీనామా చేయవచ్చు' అని పెళ్లికి ముందు జేపీ తనతో చెప్పారని, అందుకు సిద్ధపడే ఆయన్ను వివాహం చేసుకున్నానని ఆయన సతీమణి రాధ పలుసందర్భాల్లో చెప్పారు. అలా జనహితం కోసం ఆయన ఐఏఎస్ ఉద్యోగాన్ని విడిచిపెట్టి ప్రజా ఉద్యమంలోకి అడుగుపెట్టారు. లోక్‌సత్తాను స్థాపించారు. లోక్‌సత్తా సంస్థ రూపకల్పనకు ముందు జేపీ మదిలో ఎంతో ఆలోచన సాగింది. సుమారు 16ఏళ్ల కెరీర్ అనంతరం సెప్టెంబర్, 1996లో ఆయన తన ఐఏఎస్ పదవికి స్వచ్ఛంద రాజీనామా చేశారు. తనలా ఆలోచించే కొంతమంది సహచరులతో కలిసి లోక్‌సత్తా ఉద్యమసంస్థను స్థాపించారు.

**లోక్‌సత్తా ఆవిర్భావం**

భారతదేశంలో రాజకీయ, పాలన సంస్కరణల కోసం జరిగిన అతిపెద్ద ప్రజాఉద్యమంగా లోక్‌సత్తాను చెప్పుకోవచ్చు. దాదాపు ఎనిమిది కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 35-40శాతం మందికి లోక్‌సత్తా ఉద్యమం చిరపరిచితం. పదేళ్ల కాలంలో సుమారు 5000 సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రాంతీయ, జాతీయ వార్తాపత్రికల్లో వ్యాసాలు రాయటం, టెలివిజన్ కార్యక్రమాల్లో పాల్గొనటం చేశారు. సహచరులతో కలిసి ఆయన చేసిన కృషి వల్ల రాజకీయాల్లో కొంత కదలిక వచ్చింది.

భారత రాజకీయాల్లో 1997కు, 2006కు మధ్య కన్పించే అనేక మేలుమార్పుల్లో లోక్‌సత్తా పాత్ర కీలకమైంది. రాజకీయాల్లో నేరచరితుల వివరాల్ని వెల్లడించటాన్ని చట్టబద్ధం చేయటం, ఓటరు జాబితాల్లో అక్రమాలను నియంత్రించటం, సమాచారహక్కు చట్టం, సిటిజన్ చార్టర్లు, గ్రామ న్యాయాలయాలు, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, పార్టీ నిధుల చట్టంలో పారదర్శకత, పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని కట్టుదిట్టం చేయటం, మంత్రివర్గ సభ్యుల సంఖ్యను రాజ్యాంగబద్ధంగా కుదించటం లోక్‌సత్తా ఉద్యమం సాధించిన పెద్ద విజయాలు. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు కావాలనే డిమాండ్‌కు మద్దతుగా కోటీ 8లక్షల మంది సంతకాలను సేకరించటం ద్వారా వ్యవస్థ ప్రక్షాళన దిశగా ప్రజల్ని సమీకరించింది. దేశంలోని అత్యుత్తమ 10 మంది మేధావుల్లో ముందున్న జయప్రకాష్ నారాయణ్... జాతీయ సలహామండలి, పాలనా సంస్కరణల కమిషన్‌లో సభ్యునిగా కీలకరంగాల్లో మౌలిక మార్పుల్ని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దేశ విస్తృత ప్రయోజనాల కోసం పార్టీలకతీతంగా తన సేవల్ని అందించారు... కానీ తొమ్మిదేళ్ల సుదీర్ఘపోరాటం తర్వాత సమీక్షించుకుంటే, సాధించిన విజయాలు



**నేను గ్రామంలో పుట్టిపెరిగాను. ఏం చేసినా, ఎలాంటి పదవుల్లో వున్నా అవన్నీ నేను వేసుకుంటున్న వేర్వేరు దుస్తుల్లాంటివే. నా మనసులో నేను ఇప్పటికీ గ్రామానికి చెందిన పిల్లవాణ్ణే. ప్రజల పేరు మీద ఎంతెంత దోపిడీ జరుగుతోందో కళ్లారా చూశాక మౌనప్రేక్షకుడిగా ఉండలేకపోయాను. కానీ వ్యవస్థలోని అవరోధాల వల్ల అనుకున్నమేర లక్ష్యాల్ని సాధించలేకపోతున్నానని స్పష్టంగా అర్థమయ్యాక జనం చేతికి అధికారాన్నిచ్చే దిశగా సమూల ప్రక్షాళన కోసం 'లోక్‌సత్తా' ఉద్యమం చేపట్టాల్సి వచ్చింది.**

జేపీకి సంతృప్తిని ఇవ్వలేదు. డబ్బు, కులం,మతం, ప్రాంతం వంటి అంశాలను విడిచిపెట్టేందుకు రాజకీయ పార్టీలు అంగీకరించటం లేదు. ఆటనియమాలు మారకుండా ఆటగాళ్లు మారినంత మాత్రాన ప్రయోజనం ఉండదు. కొత్తతరం కోసం కొత్త రాజకీయాన్ని నిర్మించటం కోసం గాంధీ జయంతిరోజున 2 అక్టోబర్, 2006న లోక్‌సత్తా పార్టీని స్థాపించారు.

**లోక్‌సత్తా పార్టీ**

'ప్రజలే ప్రభువులు... పాలకులు సేవకులే' అనేది పార్టీ సిద్ధాంతం. హేతుబద్ధత, నైతికత ప్రాతిపదికన ఎన్నికల విధానంలో, రాజకీయ, పాలనావ్యవస్థల్లో మౌలికమార్పులు తెచ్చుకుంటే శాంతియుతంగానే అద్భుతమార్పులు సాధ్యమవుతాయని, రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్నట్టు వివక్ష లేకుండా అందరికీ ఎదిగే అవకాశాలు వస్తాయని జేపీ స్పష్టం చేస్తున్నారు. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా ప్రకృతి సూత్రాలను సంపూర్ణ సమగ్రతతో రాజకీయ సిద్ధాంతంగా, భావజాలంగా మలిచిన ఘనత జేపీదేనని చెప్పొచ్చు. లోక్‌సత్తా పార్టీని సొంత ఎస్టేట్‌లాగా కాకుండా ప్రజల ఆస్తిగా నిర్మించటమే ప్రధాన లక్ష్యం. పార్టీలో అడుగడుగునా ప్రజల భాగస్వామ్యం ఉంటుంది. పార్టీ నిర్మాణం నూటికి నూరుపాళ్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండేలా ఏర్పాటు చేశారు. గ్రామస్థాయి నుంచి అగ్రస్థాయి వరకూ రహస్య బ్యాలెట్ ద్వారా, ఓటింగ్ ద్వారా మాత్రమే నాయకులను ఎన్నుకోవాలి. దేశరాజకీయాలలో అలా రహస్యబ్యాలెట్ ద్వారా ఎన్నికైన తొలి పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్. పార్టీలో అంతర్గత ఎన్నికల నిర్వహణను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు లోక్‌సత్తా సమాయత్తమవుతోంది. సాధారణ ఎన్నికల్లో కూడా ఎవరినిపడితేవారిని ప్రజల నెత్తిన రుద్దకుండా ఈ రహస్యబ్యాలెట్ పద్ధతిని అనుసరించి బహిరంగంగా ప్రైమరీ ఎన్నికల్ని నిర్వహిస్తారు. పార్టీకిచ్చే విరాళాల్ని చెక్కు రూపంలో మాత్రమే తీసుకుంటారు. వీటికి పన్ను మినహాయింపు ఉంటుంది. ప్రతి పైసాకూ లెక్క కనిపిస్తుంది. బంద్‌లు, రోడ్డు దిగ్బంధనాలు వంటి మార్గాల్లో నిరసన కార్యక్రమాలు ఉండవు. బహిరంగ సభలకు ప్రజల్ని తరలించటం ఉండదు. ఉద్యమం, విప్లవం అంటే ప్రజల ఆలోచనల్లో స్ఫూర్తితో చైతన్యం తెచ్చి మార్పు తేవటం తప్ప... రాస్తారోకోలు, దిగ్బంధాలు, విధ్వంసాలు, విద్వేషాలు రెచ్చగొట్ట టం, హింసకు పాల్పడటం కాదు అనేది లోక్‌సత్తా పంథా. "మేం కేవలం ప్రస్తుత పార్టీలకు ప్రత్యామ్నాయం కాదు, ఓ కొత్త, ప్రత్యామ్నాయ రాజకీయాన్ని అందిస్తున్నాం" అని జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు.

లోక్‌సత్తాకు, మిగిలిన పార్టీలకు ఒక మౌలికమైన తేడా ఉంది. సాంప్రదాయ రాజకీయ పార్టీలే (సా.రా. పార్టీలు) కాకుండా సైద్ధాంతిక పునాది కలిగిన పార్టీలు కూడా తాము ప్రజలను రక్షించేందుకు వచ్చిన దైవదూతల్లా చెబుతుంటాయి. కానీ లోక్‌సత్తా ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడి, తమను తాము పరిపాలించుకునేందుకు ఒక సాధనంగా, వేదికగా ఉపయోగపడ తానని చెబుతుంది. అందుకే లోక్‌సత్తా ఎజెండా ప్రజలకు ఆత్మ గౌరవాన్ని, స్వావలంబనను అందించేలా ఉంటుంది. ఈ ప్రధాన తేడా వల్ల ఇతర పార్టీలు ఒక పరిధిని దాటి ప్రజలకు మంచి చేయలేవు, లోక్‌సత్తా ఒక పరిధి దాటి ప్రజలకు చెడు చేయలేదు. అలాంటి స్వయందిద్దుబాటు వ్యవస్థ లోక్‌సత్తా పార్టీ నిర్మాణంలో, ఎజెండాలోనే ఉంది. అందుకే "లోక్‌సత్తాలో కొందరు దొంగలు ఉండొచ్చు, కానీ లోక్‌సత్తా దొంగపార్టీ కాదు" అని జేపీ అనేక సార్లు స్పష్టంచేశారు. మావోయిస్టులు సహా కమ్యూనిజంవాదులు కలలుగనే చైతన్యవంతమైన రాజ్యరహిత సమాజం కూడా లోక్‌సత్తా ఆచరిస్తున్న రాజకీయమే.

పుట్టుకతో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, ఉచిత నాణ్యమైన ఆరోగ్యం అందించటం పార్టీ ప్రాథమిక అజెండా. అందరికీ ఆరోగ్యం, మంచి చదువు ఉండటమే దేశాభివృద్ధికి సరైన పునాది కాబట్టి వాటి మీదే లోక్‌సత్తా ఎక్కువ దృష్టి సారించింది. లక్షల నిరుద్యోగ యువతకి ఉపాధికోసం కావలసిన నైపుణ్యాన్ని అందించటం, వారికి ఉపాధిని కల్పించటం లోక్‌సత్తా పార్టీ లక్ష్యం. వీటితోపాటు అవినీతిలేకుండా సేవలు సక్రమంగా అందాలంటే స్థానిక ప్రభుత్వాలకు నిధులు, అధికారాలు ఉండాలి. అందుకే స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయాలన్నది పార్టీ ప్రాధాన్యతాంశం. 'జిల్లా ప్రభుత్వాల' ఏర్పాటుతోపాటు పంచాయతీలను స్వావలంబన గల యూనిట్లుగా తీర్చిదిద్దుతారు. మన ఆర్థికవ్యవస్థకు పట్టుకొమ్మలాంటి వ్యవసాయాన్ని ఆహారోత్పత్తి రంగంగానేకాకుండా స్వయంఉపాధిరంగంగా గుర్తించి అందులో భారీగా పెట్టుబడులు పెట్టి వ్యవసాయరంగాన్ని పూర్తి లాభసాటి రంగంగా మార్చే ప్రణాళికలను లోక్‌సత్తా సిద్ధం చేసింది. సత్వరన్యాయం కోసం గ్రామన్యాయాలయాల ఏర్పాటు, మద్యాన్ని కఠినంగా నియంత్రించటం లోక్‌సత్తా లక్ష్యం. అభివృద్ధికి శాంతిభద్రతలు ఎంతో కీలకం కాబట్టి పూర్తిస్థాయి పోలీసు సంస్కరణలతో నేరపరిశోధన విభాగానికి పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తుంది.

ఇలా నూతన రాజకీయ సంస్కృతితో కంటి ముందు పాలన, ఇంటి ముందుకు ప్రభుత్వం తేవాలన్నదే జయప్రకాష్ నారాయణ్ లక్ష్యం. ధనరాజకీయాల్ని జనరాజకీయాలుగా మార్చాలన్నదే ఆయన

**నల్లధనం, సాంప్రదాయ ధోరణులు లేకుండా ఈవేళ రాజకీయపార్టీని స్థాపించి నిలబెట్టటమంటే తేలికైన పనికాదు. కానీ ఎవరోకరు మార్పు కోసం ప్రయత్నించాలి. ఉద్యమాన్ని లోక్‌సత్తా పార్టీగా మార్చేందుకు చాలా ఆలోచించాను. కనీసం 150-200 నిద్రలేని రాత్రులు గడిపాను. 'దేశానికి దిశానిర్దేశం చేయటంతోపాటు రాజకీయాల్లో సామాన్యులు సైతం పాల్గొనేందుకు ఒక వేదికను అందుబాటులో ఉంచటం చారిత్రక అవసరం కావడం'తో లోక్‌సత్తా పార్టీ ఆవిర్భవించింది.**



ధ్యేయం. సంపూర్ణ ప్రజాస్వామ్యంలోనే ప్రజలు కుల,మత,ప్రాంతీయ విభేదాలకతీతంగా సుఖశాంతులతో బతక గలుగుతారని ఆయన ప్రగాఢ విశ్వాసం.

**సామాన్యులకే టికెట్లు...**

**డబ్బు, మద్యం పంచకుండా కూకట్‌పల్లిలో గెలుపు**

రాష్ట్ర రాజకీయాల్లో కావచ్చు, ఎన్నికల్లో కావచ్చు... లోక్‌సత్తా బరిలో లేకపోతే మిగిలిన పార్టీలన్నిటిదీ ఒకే తీరు, ఒకే ఎజెండా, చాలాచోట్ల ఒకే నాయకులు. ఆకాశంలో విహరిస్తున్న రాజకీ యాన్ని భూమార్గం పట్టించి జనరాజకీయాన్ని ఆచరణలో చూపించారు జేపీ. 2009 ఎన్నికల్లో కులం, మతం, ప్రాంతం, భాషతో ప్రమేయం లేకుండా సామాన్య, మధ్యతరగతి విద్యావంతులకు, యువతకు టికెట్లిచ్చిన ఏకైక పార్టీ లోక్‌సత్తా. వారసత్వంతో వచ్చినవారికి కాకుండా స్వయంశక్తితో ఎదిగినవారికి టికెట్లిచ్చిన ఒకే ఒక్క పార్టీ లోక్‌సత్తా. తన కంటే వెయ్యిరెట్లు ఎక్కువ ఖర్చు పెట్టే పార్టీలతో తన విధానాలు, నిజాయతీ ప్రాతిపదికన పోటీ పడి, రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను నిలిపి తన పోరాటపటిమను, ఖలేజాను జేపీ నిరూపించుకున్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి విశేష ప్రచారం చేయడంతోపాటు పోస్టాఫీసుల్లో ఓటింగ్ నమోదు ప్రక్రియను ఎంతో పోరాడి జేపీ సాధించారు. “బేసిక్స్‌ని (మూలాల్ని) ఎన్నడూ మరువకపోవటం, లక్ష్యసాధన కోసం ప్రతిరోజూ పనిచేయటం ఆయన విజయరహస్యాలు”.

డబ్బు, మద్యం పంచకుండా ఎన్నికల్లో పోటీచేయటం, విద్య, ఆరోగ్యం, ఉపాధి, జనం చేతికి అధికారం వంటి అంశాలు మొదటిసారిగా ఆ ఎన్నికల్లో చర్చకు వచ్చాయి. అలాగే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో లోక్‌సత్తా తన ప్రధాన ఎజెండాగా ప్రచారం చేసిన ‘వార్డు ప్రభుత్వం’ ప్రజల్లో ఎంతో ఆలోచన రేకెత్తించింది. రాబోయే రోజుల్లో ఇవి దేశ రాజ కీయాల్ని గణనీయంగా ప్రభావితంగా చేస్తాయనటంలో సందే హం లేదు. ప్రజల్లో చైతన్యం పెరుగుతున్న కొద్దీ లోక్‌సత్తా విజ యాలు పెరుగుతుంటాయి. డబ్బు, మద్యం పంచకుండా మహాత్మాగాంధీ కూడా గెలవలేడు అనుకుంటున్న రోజుల్లో కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచి జేపీ కొత్త రాజకీయానికి ఆశాకిరణంగా నిలిచారు. అసెంబ్లీలో నిర్మాణాత్మకంగా తన గళాన్ని వినిపించటంతోపాటు కూకట్‌పల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఒక క్రమపద్ధతిలో, నిలకడగా ఆయన కృషి చేస్తున్నారు. జాతీయస్థాయిలో అవినీతి నిర్మూలన చట్టాన్ని తెచ్చేందుకు, జిల్లాలకు అధికారాన్ని వికేంద్రీకరించే రాజ్యాంగ సవరణ తెచ్చేందుకు పార్టీలకతీతంగా మద్దతు కూడగట్టేందుకు జేపీ ప్రయత్నిస్తున్నారు.

**త్యాగాలు అక్కర్లేదు... సమాజం కోసం కాసేపు సమయం ఇవ్వండి**

**లేవండి... పాల్గొనండి... మార్చండి**

జోతిబాపూలే, నారాయణ గురు, బాబాసాహెబ్ అంబేద్కర్, రామస్వామి నాయకర్ చేపట్టిన సామాజిక ఉద్యమాన్ని కొనసా గించటం, పుట్టుకతో వివక్షలేని సమాజాన్ని సృష్టించటం లోక్ సత్తా పార్టీ మౌలికలక్ష్యం.

కులంతో, వృత్తితో, సంపదతో, హోదాతో, అధికారంతో మనిషికి ప్రత్యేక గౌరవాన్ని ఆపాదించటం సమాజానికి హానికరమని జేపీ బలంగా వాదిస్తారు. ఈ సంపూర్ణ ప్రజాస్వామిక విప్లవంలో తమ వంతు పాత్ర కోసం లోక్‌సత్తా పార్టీని ఒక వేదికగా ఉ పయోగించుకోవాలని ఆయన కోరుతున్నారు.

“మీరేమీ త్యాగాలు చేయనవసరం లేదు. స్వార్థాన్ని విడిచి పెట్టనక్కర్లేదు. కానీ మీ స్వార్థమేంటో స్పష్టంగా తెలుసుకోండి. మీ సంతోషమయ జీవితానికి, మీ బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు ఎలాంటి వ్యవస్థ కావాలో ఖచ్చితంగా నిర్ధారించుకోండి. అలాంటి మార్పుల కోసం మీ వంతు పాత్ర పోషించండి. లేవండి...పాల్గొనండి... ఈ అవినీతి రాజకీయాన్ని శాశ్వతంగా మార్చండి... లోక్‌సత్తా పార్టీతో కలసిరండి” అని జయప్రకాష్ నారాయణ్ ప్రతి ఒక్కరికీ పిలుపునిస్తున్నారు. ■

**భారతదేశాన్ని అగ్రరాజ్యంగా మార్చడానికి ‘నేను’ బదులు ‘మనం’ అని ఆలోచించి,**

## ఈ ఏడు జాడ్యాలనూ నిర్మూలిద్దాం ...

1) పెరుగుతున్న అసమానతలు, యాచక ప్రవృత్తి, పేదరికం 2) కులం, మతం, భాష, ప్రాంతం పేరుతో ప్రజల్ని నిరంతరం విభజించే ధోరణి 3) గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య అగాధం పెరుగుతూ... గ్రామాలు ఖాళీ అవటానికి, పట్టణాలు, నగరాలు జనాభాతో కిక్కిరిసి పోవటానికి దారితీయటం 4) విశృంఖల అవినీతి 5) అధికారాన్ని విపరీతంగా కేంద్రీకరించి, ప్రజల్ని నిర్వీర్యుల్ని చేయటం 6) చట్టబద్ధ పాలన కొరవడటం 7) మద్యం, మత్తుపదార్థాల వినియోగం.

**– డాక్టర్ జయప్రకాష్ నారాయణ్**

**లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యాలయం,** 5-10-180/ఎ & ఎ1, బాండ్‌లేన్స్, ఆదర్శనగర్, హైదరాబాద్ - 500004.
ఫోన్స్ : 91-40- 23231818, 23232829 ఫ్యాక్స్ : 040- 23230111, www.loksatta.org

**(16 వ పేజీ తరువాయి...)**

మున్సిపల్ ఎన్నికల కోసం కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ పార్టీ, ఆ పార్టీ అని తేడా లేకుండా తెగబడి దోచుకుతింటున్నారని జయప్రకాష్ నారాయణ విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బంగారు నాణెలను పంచిపెట్టి అధికారంలోకి వచ్చిన ఘనులు ఉన్నారన్నారు. యాగీ చేయడమే రాజకీయమైతే అలాంటి రాజకీయాలు మనకు అక్కర్లేదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

అధికారం ప్రజల చేతుల్లోకి వెళ్ళాలంటే ముందుగా స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీల్లో స్వరాజ్యం రావాలని జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. ఈ జిల్లాలో సుమారు40 నుంచి 50 దాకా చిన్న పట్టణాలు ఉన్నాయన్నారు. ఒక్కో పట్టణాన్ని రూ. 50 నుంచి 100 కోట్లు నిధులు ఖర్చుచేసి అభివృద్ధి చేయాలని సూచించారు. తద్వారా ప్రతి పట్టణంలో సుమారు పదివేల మందికి ఉపాధి కల్పించవచ్చునని చెప్పారు. తాను ఈ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసినప్పుడు కేవలం 42 కోట్ల రూపాయల వ్యయంతో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ద్వారా సుమారు రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించగలిగామని అన్నారు. ఇది పూర్తి రైతుల విజయమన్నారు. నేడు రూ.500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన గుండ్లకమ్మ ప్రాజెక్టు ద్వారా ఇంతవరకు ఒక ఎకరాలకు కూడా ద్వారా సాగునీరందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా భాగస్వామ్యం లేకపోవడం వల్లనే ఇలా జరిగిందన్నారు. ఒకవేళ సాగునీరందించినప్పటికీ 80 వేల ఎకరాలకు మించి అందిందన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అభివృద్ధి పనులు సత్వరంగా జరగాలంటే ఖచ్చితంగా ప్రజాభాగస్వామ్యం ఉండాలన్నారు.

ఒంగోలులో లోక్‌సత్తా జిల్లా కార్యాలయం ప్రారంభానికి వస్తూ ప్రమాదంలో మరణించిన ముగ్గురి కార్యకర్తల కుటుంబాలకు జయప్రకాష్ నారాయణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.25 వేల వంతున ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

సమావేశంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటారి శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా పార్టీ ఇన్‌చార్జి నర్రా శ్రీధర్, జిల్లా మహిళా అధ్యక్ష, కార్యదర్శులు శారద, రత్నకుమారి, మైనార్టీ, సెల్ జిల్లా అధ్యక్షుడు రఫీ అహ్మద్ , అద్దంకి దర్శి నియోజకవర్గాల ఇన్‌చార్జిలు సాంబశివరావు, ఎం. శ్రీనివాసరావులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు డాక్టర్ రాధాదేవి, పట్టణ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, పాటిబండ్ల గోపాలస్వామి, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలను పరిష్కరించాలి

**ఒంగోలు టూటౌన్ :** పన్నుకు తగిన సేవల కోసం, అవినీతి లేని పాలన కోసం గడువులోగా ఎన్నికలు నిర్వహించాలని, ఛైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సత్తా చేపట్టిన ప్రజా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లు శివరమేష్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలో శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డుకు స్థల నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు పగడ్బందీగా చేపట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలకు వరద ముప్పు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పట్టణంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన దోమలు, పందుల బెడద కారణంగా స్వైన్‌ఫ్లూ, మలేరియా తదితర వ్యాధులు సోకుతున్నాయన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు.

తొలుత కేశవస్వామి పేట వద్ద నుంచి మున్సిపల్ ఎన్నికలను వెంటనే జరిపించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి మంగమూరు రోడ్డు, లాయర్‌పేట, కోర్టు ఎంటర్ చర్చి సెంటర్‌ల మీదుగా ట్రంకురోడ్డు, అద్దంకి బస్టాండ్‌ల మీదుగా కర్నూల్ రోడ్డు చేరుకుని అక్కడ 60 అడుగుల రోడ్డులో జరగాల్సిన బహిరంగ సభ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి లోక్‌సత్తా పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.



**లోక్‌సత్తా ఆధ్వర్యంలో ప్రజాధర్నా**

**సిద్ధిపేట మున్సిపాలిటీ :** ఎన్నికలను స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రజా ధర్నా నిర్వహించారు. రెండు గంటల పాటు బైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మార్క సుధాకర్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు తుమ్మన చంద్రారెడ్డి వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఐతా చంద్రయ్య, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మెట్ట శంకర్, కళాకారుడు, భీమసేన, మహిళాసత్తా నాయకులు శంకరమ్మ, పద్మ, బాలమణి, ప్రమీల, కుతిలీబాయి, యువసత్తా ప్రతినిధులు, నగేశ్, సుధాకర్,




చందా సురేశ్, సిద్ధేశ్వర్, ప్రవీణ్‌కుమార్, రంగాచారి, మిర్‌దొడ్డి, మండల ఎంఆర్‌పీఎస్, అధ్యక్షుడు ఎల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**లోక్‌సత్తా ఆధ్వర్యంలో ధర్నా**

**కృష్ణా, మచిలీపట్నం :** త్రాగునీరు అందించాలని, పారిశుధ్యం మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తూ లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆగస్టు 25న మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి వజీర్, డాక్టర్ ప్రేమ్‌నాథ్, ఎం.వి. నాగేశ్వర్‌రావు, వై.వి. సుబ్రహ్మణ్యం, నడకుదిటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్‌కు ఎంవీ నాగేశ్వరరావు నేతృత్వంలో వినతిపత్రం సమర్పించారు.

**మున్సిపల్ ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలి**

**తూర్పుగోదావరి, తుని :** త్వరలో నిర్వహించే మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్ష పద్ధతి విధానాన్ని అమలు చేయాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆర్. చంద్రకళ కోరారు. ఆగస్టు 25న స్థానిక రాజా ప్రభుత్వ పాఠశాల ఎదుట గల రోడ్డులో పట్టణశాఖ అధ్యక్షుడు కడిమిశెట్టి హరిగోపాల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని మున్సిపల్ కమిషనర్ యు. శారదాదేవికి వినతిపత్రం సమర్పించారు. పార్టీ నాయకులు కె. నరసింహమూర్తి, ఎస్ రాంబాబు, ముత్యం వీరబాబు, పి.తాతారావు పాల్గొన్నారు.

**కార్పొరేషన్ వద్ద లోక్‌సత్తా ధర్నా**

**తూర్పుగోదావరి, కాకినాడ :** బీసీ గణన పేరుతో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేసేందుకు ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ లోక్‌సత్తా నగర శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 25న కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డా॥ ఆలూరి విజయలక్ష్మి ఈ సమస్యలపై కార్పొరేషన్ ఏ.ఓ. వీరభద్రరావుకు వినతి పత్రం అందజేశారు. ఆందోళనలో లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.డి.రామారావు, నగర అధ్యక్షుడు నెక్కంటి శ్రీనివాస్, కార్యదర్శి శివరామకృష్ణ, మహిళా సత్తా అధ్యక్ష, కార్యదర్శులు లీలా సావిత్రి, డాక్టర్ వై. వసంత, సభ్యులు భవానీ, యువసత్తా నాయకులు ఎస్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల నిర్వహణపై ప్రజాబ్యాలెట్**

రానున్న కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలా? పరోక్ష పద్ధతిలో నిర్వహించాలా? అనే అంశం పై నగర లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం వద్ద బ్యాలెట్ బాక్సు ఏర్పాటు చేశారు. 2005 వరకు మునిసిపల్ ఛైర్మన్, మేయర్ పదవులను ఓటర్లుగా ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతి ఉండేదని, 2005 నుంచి ఈ విధానాన్ని పరోక్ష ఎన్నికలుగా మార్చినందున దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నామని లోక్‌సత్తా నగరాధ్యక్షుడు నెక్కటి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రజా బ్యాలెట్‌ను కూడా ప్రజలు ఆసక్తిగా గమనించారు.

**పన్నులకు తగిన సేవలు అందటం లేదు**

**ఆదిలాబాద్, నిర్మలటౌన్ :** మున్సిపాలిటీలు విధిస్తున్న పన్నులకు తగిన సేవలు ప్రజలకు లభించడం లేదని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు పూండ్రు నర్సారెడ్డి అన్నారు. ఆగస్టు 25న పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో అవినీతి పెరిగిపోతోందని, దీనివల్ల అనేకమంది పట్టణ మున్సిపల్‌లో గతంలో ఛైర్మన్‌గా కొనసాగిన వ్యక్తి మరుగుదొడ్ల నిధులను కాజేశాడన్న విషయమై ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, నాయకులు, కరిపె గణేష్, సాయిక్రిష్ణ, సాయి, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

**వార్డు కమిటీలకు నిధులివ్వండి : లోక్‌సత్తా**

**అనంతపురం, రాయదుర్గం:** పురపాలక సంఘంలో వున్న వార్డుల్లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి వార్డు కమిటీలను ఏర్పాటు చేసి నిధులను కేటాయించి వాటిని పరిష్కారం చేయాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాయల కొండయ్య డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట లోక్‌సత్తా పార్టీ ఆగస్టు 25న శిబిరాన్ని ఏర్పాటు చేసి దీక్షను నిర్వహించింది. ఇందిరమ్మ పథకం కింది ఇళ్లు నిర్మించుకుని అవస్థలు పడుతున్న లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రూ. 52 కోట్లతో నిర్మించిన హెచ్చెల్సీ తాగునీటి పథకం ద్వారా పట్టణవాసులకు తాగునీటిని త్వరితగతిన అందించాలని కోరారు. ముస్లిం మైనార్టీల కోసం లైబ్రరీని ఏర్పాటు చేయాలని డిమాండ్

**ఆదర్శాలని, నీతి నియమాలని మర్చిపోయినప్పుడే ఓటమి ఎదురౌతుంది.** – జవహర్‌లాల్ నెహ్రూ

**తప్పుదారి పట్టిన మనసు కంటే పెద్ద శత్రువు లేదు**

– గౌతమబుద్ధుడు

చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ తాలుకా కన్వీనర్ బాబు, మహిళాసత్తా అధ్యక్షులు పి. అరుణ, పట్టణ కార్యదర్శి అబ్దుల్లా, నాయకులు ధనంజయ, శ్రీనివాసులు, చౌడప్ప రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వమే రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుంది

**మెదక్, సంగారెడ్డి:** రాష్ట్రంలో మున్సిపల్‌కు ఎన్నికలు ఈ సెప్టెంబర్ నెలాఖరులోగా జరగాల్సి వుండగా కుంటిసాకులతో ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 25న మున్సిపల్ కార్యాలయం వద్ద "ప్రజాధర్నా" చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మనపల్లి, జాతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలు నేరుగా ఎన్నుకునే హక్కు వుందని పరోక్ష ఎన్నికల ద్వారా అంటే ప్రజల హక్కును కాలరాయడమేనని అన్నారు. మహిళాసత్తా ప్రతినిధి శంకరమ్మ తదితరులు మాట్లాడిన అనంతరం కమిషనర్ గార్కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు రామ్మోహన్‌రావు, కార్యదర్శి, కె.సుధీర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పి. మాధవరెడ్డి, నగేష్, సురేష్, సుధాకర్, బాలకిషన్, రాజు పద్మ, ప్రమీల లక్ష్మి, మహిళాసత్తా, యువసత్తా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహించాలంటూ లోక్‌సత్తా ధర్నా

**పశ్చిమగోదావరి, నరసాపురం :** షెడ్యూలు ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఆగస్టు 25న లోక్‌సత్తా పార్టీ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించింది. ఎన్నికలు నేరుగా నిర్వహించాలని, మురికివాడల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని ఈ సందర్భంగా నినాదాలు చేశారు. అనంతరం కమిషనర్ సత్యవేణిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరిగినీడి నాగభూషణం, యర్రబెల్లి లలితాదేవి, మల్లుల వెంకటేశ్వరరావు, సిహెచ్ సుబ్బారావు, టి రామారావు, వేణుగోపాల ప్రసాద్, వలువల శ్రీ రామకృష్ణ, ఎన్.మల్లిక్ తదితరులు పాల్గొన్నారు..




## మునిసిపల్ కార్యాలయం ఎదుట లోక్‌సత్తా ధర్నా

**పశ్చిమగోదావరి, తణుకు :** మునిసిపల్ ఎన్నికలు గడువులోగా నిర్వహించాలని, పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. మనోరమ డిమాండ్ చేశారు. లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆగస్టు 25న స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. లోక్‌సత్తా పట్టణ ఉపాధ్యక్షుడు డాక్టర్ వంక రామదాసు మాట్లాడుతూ... పలు వార్డుల్లో ప్రజలు రోగాలు, అంటువ్యాధులకు గురవుతున్నారని, పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చాలని కోరారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ బి. బాలస్వామికి వినతిపత్రం అందజేశారు. ప్రముఖ న్యాయవాది మద్దిపాటి రాజశేఖర్, జక్కంశెట్టి, శ్యామ్‌సుందర్, ఎండీ అమీర్‌హంజా, వి. ప్రశాంతి, కె. కిరణ్మయి, శివశంకర్, సీపీఐ ఏరియా కార్యదర్శి కోనాల భీమారావు, ఎంఎస్‌కె చైతన్య పాల్గొన్నారు.

## లోక్‌సత్తా ధర్నా

**పశ్చిమగోదావరి, భీమవరం :** గడువులోగా మున్సిపల్ ఎన్నికలు విధిగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కార్యాలయం వద్ద లోక్‌సత్తా నాయకులు ఆగస్టు 25న ధర్నా నిర్వహించారు. స్థానిక సంస్థల పరిష్కారానికి ఏర్పాటు చేసిన వార్డు కమిటీలు గడువు రెండేళ్లు పూర్తయిన ఇంత వరకు నిధులు పంపిణీ కాలేదని, దీనితో ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయాయని, సత్వరం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ కో ఆర్డినేటర్ అల్లూరి సీతారామారాజు ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## పట్టణ సమస్యలను పరిష్కరించాలి

**విజయనగరం, పార్వతీపురం :** పట్టణ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పి. రవికుమార్ మున్సిపల్ మేనేజర్ శంకరరావుకు ఆగస్టు25న వినతిపత్రాన్ని పార్టీ సభ్యులతో కలిసి అందజేశారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా, కొద్దిపాటి వర్షానికే ప్రధాన రహదారి ముంపునకు గురవ్వడమే కాకుండా వ్యాపార, వాణిజ్య సముదాయాలు, షాపులు ముంపునకు గురవుతున్నాయన్నారు. అత్యవసరంగా అక్కడ వున్న కాలువల్లో



పూడికలను తొలగించి పట్టణాన్ని వరద ముంపు భారి నుంచి కాపాడాలని కోరారు.

వైకేఎం కాలనీ వద్ద విద్యుద్దీపాలు వేయాలన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న తాగునీటి సరఫరాను క్రమబద్దీకరించి సక్రమంగా ప్రతి రోజు నిర్ణీత సమయంలో సరఫరా అయ్యేటట్లు చేయాలన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆనుకొని ఉన్న సిమెంట్ రోడ్డును చెత్తకుండీగా వాడుకుంటున్నారని తెలిపారు.




**లోక్‌సత్తా ప్రజా ధర్నా**

**కృష్ణ, విజయవాడ అర్బన్ :** ఆగస్టు 25న పార్టీ పిలుపుమేరకు మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని కోరుతూ విజయవాడ మున్సిపల్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చుంటూరి రాజేంద్రప్రసాద్, మహిళాసత్తా ఉపాధ్యక్షుడు పిల్లలమర్రి సరళకుమారి ప్రజా వ్యతిరేక జి.వో 973ను రద్దు చేసి చెత్త మీద పన్ను లేకుండా చేయాలని, ఎన్నికలు వాయిదా వేయకూడదని కోరుతూ వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు యువసత్తా డాంగే, కార్యదర్శులు బండ్లమూడి మురళీకృష్ణ, బి. శోభారాణి, యువసత్తా జిల్లా కార్యదర్శి గద్దం శివకుమార్, డివిజన్ నాయకులు బూర్ల కొండలరావు, బి. అశోక్‌కుమార్, కె. శ్రీనివాసరావు, పి. సుందరయ్య, పి. గురుప్రసాద్, కె. సుబ్బారెడ్డి, యువసత్తా నాయకులు ఏసుపాదం, పొట్లూరి కృష్ణారావు, డి. జగన్ మోహన్‌రావు, గౌరీశంకర్, వల్లభనేని సురేష్, యస్. రోషన్‌బాబు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.



**రెండవ విడత మున్సిపల్ ఎన్నికల శిక్షణా తరగతులు**

మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల శిక్షణా తరగతులను అర్బన్ లోక్‌సత్తా పార్టీ ఎగ్జిబిషన్ సొసైటీ(ఆటోనగర్) హాలులో ప్రారంభించింది. ఈ శిక్షణలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవటం, ప్రజలను ఓటింగ్ పట్ల ఆసక్తి కలుగచేయటం, పెద్ద ఎత్తున సభ్యత్వం చేర్పించటం, డివిజన్లలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేసి డివిజన్ మ్యానిఫెస్టోలను తయారుచేయటం తదితరులు అంశాలపై ఆసక్తికరమైన వివరాలతో శిక్షణను ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా అధ్యక్షుడు చుండూరి రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, అర్బన్ ప్రధాన కార్యదర్శి వి. రాజమణి, మహిళా కార్యదర్శి వాడపల్లి శ్రీదేవి, యువసత్తా జిల్లా కార్యదర్శి గద్దం శివకుమార్, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల రత్నం, కార్యదర్శులు బండ్లమూడి మురళీకృష్ణ, బండారు పూర్ణచంద్రరావు, బి. శోభారాణి, 59వ డివిజన్ అధ్యక్షుడు బి. కొండలరావు, బి. అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**గడువులోపే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి :**

**వరంగల్, కార్పొరేషన్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో పాలకవర్గం గడువు ముగిసేలోపే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని, మేయర్, మున్సిపల్ ఛైర్మన్లను ప్రత్యక్షంగా ఎన్నుకునే అవకాశం ప్రజలకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు

25న బల్దియా కార్యాలయాల ఎదుట లోక్‌సత్తా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. 'బల్దియా' అధికారులు జారీ చేసే జనన, మరణ ధృవీకరణ పత్రాలు. ఇంటి నిర్మాణ అనుమతి, నల్లా కనెక్షన్ మంజూరు చేయటం లేదని ఆరోపించారు. అలా చేయలేని పక్షంలో దరఖాస్తుదారులకు రోజుకు రూ.100 చొప్పున పరిహారం చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు పర్చా కోదండ రామారావు పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్. గట్టయ్య, జిల్లా నేతలు, జెట్టి రవికుమార్, సోమేశ్వరరావు, అభిలాష్, సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కె. నాగేశ్వరరావు, బజ్జూరి కావ్య, బానోతు మోల్‌చంద్, రామారావు, లోక్‌సత్తా ఉద్యమసంస్థ ప్రతినిధులు బి.వాసుదేవరావు, బనగాని శ్రీహరి గౌడ్, బాలాసాని లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా కార్యాలయం ప్రారంభం

**వరంగల్ :** ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలు సమానంగా అందాలంటే ప్రస్తుతం సాగుతున్న కులాల రాజకీయ వ్యవస్థ మారాలని, దాన్ని మార్చడానికి లోక్‌సత్తా పార్టీ ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చకోదండ రామారావు అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోకి మార్చిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రాజకీయాల్లోకి యువత, మహిళలు, మధ్యతరగతి వర్గాలు, మేధావులు చేరి ప్రక్షాళన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహేశ్వరపుగట్టయ్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు వేణు మాధవస్వామి, జగన్నాధం, జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి రవికుమార్, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, యువసత్తా జిల్లా అధ్యక్షులు రాజు, అభిలాష్ జగదీశ్వర్ సోమేశ్వర్, సదాశివరెడ్డి, రమణారెడ్డి, రజనీకర్‌రెడ్డి, వి. మహేష్, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

**పర్వతగిరి :** ఎన్నో ఏళ్ళుగా నామమాత్రపు వేతనాలతో గ్రామ పంచాయితీల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లోక్‌సత్తా జిల్లా నాయకుడు జెట్టి రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు సమ్మెచేస్తున్న పంచాయితీ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతూ.... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి రవికుమార్, జిల్లా కో-కన్వీనర్ ఎర్రబెల్లి సంపత్ రావు, నాయకులు శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా పార్టీ ప్రజాధర్నా:

**నల్గొండ, రామగిరి :** మున్సిపల్ ఎన్నికలను సకాలంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నల్గొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు




పార్థసారధి, నాయకులు ఒంటెపాక యాదగిరి, కమలమ్మ, నీరుకొండ లచ్చయ్య పాల్గొన్నారు.



## ఎన్నికల వాయిదా రాజ్యాంగ ఉల్లంఘనే

**మిర్యాలగూడ :** రాష్ట్రంలో మున్సిపాలిటీలకు కార్పొరేషన్లకు జరగాల్సిన ఎన్నికలు ప్రభుత్వం వాయిదా వేయడానికి యోచిస్తుందని, వాయిదా రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌రావు తెలిపారు. మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో ఛైర్మన్, మేయర్ పదవులకు పరోక్ష ఎన్నికలు నిర్వహించడం, ప్రజలకు నేరుగా ఎన్నుకునే హక్కు కాలరాయడమే నన్నారు. వెంటనే వార్డు కమిటీలు, నిధులు సమకూర్చి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు మారేపల్లి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, జ్యోతి, ఎం.వి.ఆర్.రెడ్డి, కుతుబుద్దీన్, రామలింగాచారి రమేష్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**సూర్యాపేట, భానుపురి :** షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్‌లో నిర్వహించాలని లోక్‌సత్తా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కర్నూరపు రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. లోక్‌సత్తా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలు తాగునీటి కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. పాలేరు జలాలను సూర్యాపేటకు రప్పించి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర బీసి సెల్ నాయకుడు పెద్దిరెడ్డి రాజా, మండల పార్టీ అధ్యక్షుడు

పటేల్ రమేష్‌రెడ్డిలు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సత్తా రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సరోజాదేవి, లోక్‌సత్తా తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస, రామాదేవి, ఫనీ, సోమయ్య, పవన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ ముందు లోక్‌సత్తా ధర్నా

**ఖమ్మం :** లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరంలో రాష్ట్ర కార్యదర్శి రవిమారుత్, జిల్లా అధ్యక్షులు జూపల్లి సత్యనారాయణ, నాయకులు చింతల లింగేశ్వరరావు, సామినేని రాఘవులు తదితరులు డి.ఇ. ఈశ్వర ప్రసాద్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లారావు, భద్రునాయక్, ప్రసాద్, రేగళ్ల రాంరెడ్డి, ఉమాశంకర్, జాన్సన్ రాంబాబు లెనిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




### మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాల సమర్పణ

**గుంటూరు, నరసరావు పేట :** స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట లోక్‌సత్తా పార్టీ ప్రజాధర్నా నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత అత్తలూరి బాల భాస్కర్ సీనియర్ నేతలు చుండూరి సత్యనారాయణ, ఆర్.సీతారామారావు, మహిళా సత్తా జిల్లా అధ్యక్షులు లలిత కుమారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

లోక్‌సత్తా ప్రతినిధి బృందం కలిసి రాష్ట్ర పురపాలక సంఘం మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని ఉద్దేశించిన నాలుగు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పార్టీ నేతలు కోళ్ళ వెంకటేశ్వర్లు, గంటానిర్మలాబోస్, ఈదర గోపీచంద్‌లు నాయకత్వంలో అందచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న 14 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.రామలింగారెడ్డి ప్రసన్న కుమారి, పోతురాజు, మస్తాన్‌వలి, విజయ, ఏడుకొండలు, ఆళ్ళ సుబ్బారెడ్డి పూజల హనుమంతరావు చెన్నయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలి

**నెల్లూరు, గూడూరు:** స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, సకాలంలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికలు ప్రత్యక్షంగా నిర్వహించాలని, పట్టణంలో పారిశుద్ధ్యం



మెరుగు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో ఉన్న 8 పార్కులను పునర్నిర్మించాలని, కబ్జా అయిన మున్సిపాలిటీ స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలనే డిమాండ్లతో కూడిన అర్జీని కమిషనర్‌కి ఇచ్చి మున్సిపల్ శాఖామంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గూడూరు డివిజన్ కన్వీనర్ కె.వి.కృష్ణయ్య నాయకులు కె. రవీంద్ర, జి.చెంచయ్య, టి.ఇజ్రాయిల్ కుమార్, ఎస్.కె.షెబ్బీర్, కృష్ణారెడ్డి, మున్నా శేఖర్, మహిళా నాయకులు సాహెరా తదితరులు పాల్గొన్నారు.




### ప్రజాసమస్యలపై లోక్‌సత్తా ప్రజాధర్నా

**కర్నూలు, ఆదోని :** లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని, కాలపరిమితి ముగిసేలోపు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న మునిసిపల్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ప్రజాధర్నా నిర్వహించారు. జిల్లా నాయకుడు శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి నారాయణ రెడ్డి ఫ్యాక్స్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శంకర్, పత్తి కొండ నియోజక వర్గ బాధ్యుడు ఆనందాచారి మహమ్మద్, వి.రంగన్న, విజయభాస్కర్, అబ్దుల్‌వాహీద్, మధు, శ్రీనివాసులు, గాదిలింగ, మోహన్ కుమార్, మాణిక్యరెడ్డి, తరుణి కుమారి, బషీద్ తదితరులు పాల్గొన్నారు.

### అవినీతికి చరమగీతం పాడండి

**వెల్దుర్తి :** యువత సమాజంలో అవినీతికి చరమగీతం పాడాలని లోక్‌సత్తా పత్తికొండ నియోజక వర్గ ఇంఛార్జి ఆనంద్ ఆచారి

అన్నారు. పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ లోక్‌సత్తా పార్టీ అవినీతి పై పోరాటం సాగిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జరిగే అక్రమాలకు అడుడ్డకట్ట వేయాలన్నారు. అనంతరం మండలంలో యువసత్తా కమిటీని అల్లాబాకాష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నాయకులుగా రాజు ఆచారి, ఉపాధ్యక్షుడుగా రఫీ, కార్యదర్శిగా జాకీర్‌లను ఎన్నుకున్నారు.

## పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు :** లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు డా॥ టి.శరత్ బాబు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ.వి.శివనాగేశ్వరరావు, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి శ్రీకొండముది సాంబయ్య, నగర మహిళాసత్తా కార్యదర్శి శ్రీమతి కె.దుర్గాదేవి, నగర యువసత్తా ప్రధాన కార్యదర్శి శ్రీ.జె.బి.సురేష్, నగరపార్టీ ఉపాధ్యక్షులు శ్రీవల్లూరి సదాశివరావు, నగర పార్టీ కార్యదర్శి శ్రీ.యు.వి.సత్యనారాయణ యువసత్తా నగర అధ్యక్షులు శ్రీ యం.శ్రీనాథరెడ్డి, అరవింద్, మహిళాసత్తా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి జి.పద్మరాణి తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**ఖమ్మం :** 64వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జూపల్లి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో కార్యదర్శి చింతల లింగేశ్వరరావు, యువసత్తా నాయకులు పుల్లారావు, ఆంజనేయులు నాయకులు వి.రమేష్ బాలస్వామి, బద్రూనాయక్ రాంబాబు, కృష్ణ, రాంరెడ్డి, ఎమ్.రమేష్, బానుప్రసాద్, షారూక్, దినేష్, లెనిన్, జాన్సన్, సందీప్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు ఎన్నికలు నిర్వహించాలి

**అనంతపురం, గుంతకల్లు :** ఆగస్టు 25న మున్సిపాలిటీ ఎన్నికలను గడువులోపు నిర్వహించాలని కోరుతూ లోక్‌సత్తా గుంతకల్లు శాఖ నాయకులు ప్రజాధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసుకు వినతి పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌ఛార్జి రామ్మోహన్, జిల్లా పరిశీలకులు నాగేంద్ర, పార్టీ గుంతకల్లు నియోజక వర్గ ఇన్‌ఛార్జి సన్నపొదమల రామ్మోహన్ ఆధ్వర్యంలో ముందుగా మహాత్మాగాంధీ సర్కిల్ నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. లోక్‌సత్తా పార్టీ జిల్లా పరిశీలకులు, శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జి నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు ఇస్మాయిల్, యువసత్తా నాయకులు నాగరాజు, మల్లయ్య, మల్లి, చిన్నా, సత్యనారాయణ, రాముడు, అంజి బాబు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు వాయిదా సరికాదు

**అదిలాబాద్, పాత మంచిర్యాల :** తాత్కాలిక రాజకీయ లబ్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలను వాయిదా వేయడం అనుచితచర్యగా లోక్‌సత్తా జిల్లా ఇన్‌చార్జి ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. మంచిర్యాలలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు మంచిర్యాల మున్సిపాలిటీకి రూ॥2.63 కోట్ల పన్నులు బకాయిలు ఉన్నాయని, వీటిని సకాలంలో వసూలు చేసి పట్టణ అభివృద్ధికి వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ శివారు ప్రాంతాలైన కొత్త గుడిసవెలు తిలక్‌నగర్, రాజీవ్‌నగర్, గాంధీనగర్, ఒడ్డెర కాలనీ ప్రజలకు పైపులైన్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 23వ వార్డులో అధికారులు అనర్హులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని, ఈ విషయంపై జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరోపించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రజా సేవలకు వినియోగించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో లోక్‌సత్తా జిల్లా అధ్యక్షురాలు మేకల సరోజ, జిల్లా కార్యదర్శి తమ్మెటి శ్రీనివాస, కోశాధికారి దేవులపల్లి లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు భామయ్య, యువజన నాయకులు వినోద్, విద్యార్థి నాయకులు సుధీర్‌లు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని లోక్‌సత్తా ఆందోళన

**పశ్చిమగోదావరి, ఏలూరు కార్పొరేషన్ :** రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆగస్టు 25న ఏలూరు మున్సిపల్ కమిషనర్, మేయర్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఈ ధర్నాలో లోక్‌సత్తా నాయకులు చిక్కా భీమేశ్వరరావు, మొగళ్లపు వెంకటేశ్వరరావు, రంభా సుందరరావు, పి.సన్యాసిరాజు, నున్నా కృష్ణయ్య, బి.బలరామకృష్ణ, మాణికల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**తాడేపల్లి గూడెం రూరల్ :** గడువులోగా మునిసిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద లోక్‌సత్తా పార్టీ నాయకులు ఆగస్టు 25న ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నాగనర్సింహారావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని

సమర్పించారు. ఈ ధర్నాలో ప్రచార కార్యదర్శి సాగిరాజు జానకి, రామరాజు, పట్టణ అధ్యక్షుడు కె.లక్ష్మీ నారాయణ, నాయకులు కందుల బాబ్జీ, కె.వి.రమణారావు, లలితా, నారాయణరావు, పుట్టా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు ఎన్నికలు నిర్వహించాలి

**గుంటూరు కార్పొరేషన్ :** స్థానిక సంస్థలకు గడువులోపు ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎదుట ప్రజాధర్నా కర్యాక్రమాన్ని నిర్వహించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్య నిర్వహణ లేకపోవడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారని, నగరంలో మౌలిక వసతుల కల్పనలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగటం లేదని అన్నారు. ధర్నా నిర్వహించిన అనంతరం గడువులోపు ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నేతలు కమిషనర్ ఇలంబరిదికి వినతిపత్రం ఇచ్చారు.

## గడువు తేదిలోగా ఎన్నికలు నిర్వహించాలి

**చిలకలూరి పేట టౌన్ :** గడవు తేదిలోగా మున్సిపనల్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆగస్టు25న ప్రజా ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వారి బాధ్యతలను నిర్వర్తించాలని, పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వాలు నడిపిస్తున్న ప్రజలను బిచ్చగాళ్ల మాదిరిగా చూడవద్దని, వారి సమస్యలు తీర్చమని ప్రాధేయపడే పరిస్థితి మారాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాసు భానుప్రసాద్ పట్టణపార్టీ అధ్యక్షుడు జబ్బార్, పార్టీ నాయకులు కె. అంజనేయులు, ఖాదర్, మహేష్, అనిల్, సిద్ధిక్, మానస్ ఉన్నారు.

## ప్రజా సమస్యలు పట్టని పాలకులు : లోక్‌సత్తా ప్రజాధర్నా

**వినుకొండ :** సమస్యల పరిష్కారంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద లోక్‌సత్తా ఆధ్వర్యంలో ఆగస్టు 25న ప్రజాధర్నా జరిగింది. ఈ సందర్భంగా లోక్‌సత్తా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జె.ఐరామ్మూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాలకుల్లో అధికారుల్లో పారదర్శకత లోపించిందన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుకావడం లేదని అర్హులకు న్యాయం జరగటం లేదన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు స్తంభాలు వేసి సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభానికి నోచుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పట్టణంలో సక్రమంగా వీధిలైట్లు వెలగడంలేదని, పారిశుధ్యం అధ్వాన్నంగా మారిందని తెలిపారు. శివారు కాలనీల్లో సమస్యలు తిష్టవేశాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాది ఎంఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ జోక్యం పెరిగిందని ఆరోపించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. చట్టబద్ధమైన పాలన కావాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కె.రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు దాసరి గంగారావు, అమర్‌బాబు, శంకర్, బ్రహ్మం, జె.నాగేశ్వరరావు, మంగారావు, సీతయ్య, కృష్ణ, వేణు, పెండ్యాల శ్రీనివాసరావు చీదెళ్ళ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో ధర్నా

**తూర్పుగోదావరి, సామర్లకోట :** మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని లోక్‌సత్తా నాయకులు ఆగస్టు 25న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. లోక్‌సత్తా కాకినాడ పార్లమెంటు నియోజక వర్గం అధ్యక్షుడు కరణం వెంకటేశ్వర రావు లోక్‌సత్తా పార్టీ నాయకులు గుంటూరు రామరాజు, పి.సూరిబాబు, జార్జి ముల్లర్, ఎం. రత్నం రాజు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను సకాలంలో జరపాలి

**నిజామాబాద్ :** మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్ నెలాఖరులోగా నిర్వహించాలని, మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతి ద్వారా జరపాలని కోరుతూ లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 25 నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు మర్రిరాంరెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థ, మున్సిపాలిటీలలో అనేక సమస్యలు పేరుకుపోయాయని, వెంటనే నిధులు విడుదల చేసి వార్డు కమిటీల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుంచి నగరపాలక సంస్థ కార్యాలయానికి వెళ్లి ఇన్‌ఛార్జి కమిషనర్ నజీంఅహ్మద్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి రమాదేవి, జిల్లా మున్సిపల్ ఇన్‌ఛార్జి గంగాధర రావు, నగర అధ్యక్షులుధర్మేందర్, డి.సత్యనారాయణ, లాయక్ హైమద్, మహేష్‌గౌడ్, ఏ.కే.లత, శ్యాం, సరస్వతి, గిరిజ, పార్వతి, నంద్రేకర్, రాజ్‌భరత్, మసూద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్వరమే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి ప్రజాధర్నాలో లోక్‌సత్తా డిమాండ్

**పాత శ్రీకాకుళం :** గడువులోగా పురపాలక సంఘాల ఎన్నికలు నిర్వహించాలని లోక్‌సత్తా జిల్లా శాఖ డిమాండు చేసింది. ఈ మేరకు ఆగస్టు25న స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట లోక్‌సత్తా ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు, స్థానికులతో నిర్వహించిన ప్రజాధర్నా సందర్భంగా లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు మున్సిపల్ శాఖా మంత్రి ఆనంరామనారాయణ రెడ్డికి వినతిపత్రాన్ని పంపించేందుకు మున్సిపల్ మేనేజర్‌కు




అందించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా జిల్లా నాయకులు బి.జగదీష్, ఎ.నాగేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, యువసత్తా నాయకులు పి.రాంబాబు, గౌరీశంకర్, మహిళాసత్తా నాయకులు కె.బుజ్జమ్మ, ఎస్.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అవినీతిని నిర్మూలించండి

### పురపాలక కార్యాలయం ఎదుట లోక్‌సత్తా ప్రజాధర్నా

**చిత్తూరు :** చిత్తూరు మున్సిపాలిటీలో అవినీతిని నిర్మూలించాలని స్థానిక లోక్‌సత్తా నాయకులు ఆగస్టు25న ప్రజాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు వి.జయకుమార్ మాట్లాడుతూ కమిషనర్ అసమర్థత వల్ల మున్సిపల్ పాలన రాజకీయ నాయకుల చేతుల్లో అల్లాడుతోందన్నారు. 5 సంవత్సరాలుగా చేపట్టిన పనులు, ప్రజానిధుల దుర్వినియోగం, పనులు చేయకుండానే దొంగ బిల్లులు తయారు చేయడంపై విజిలెన్స్ కమిటీలతో విచారణ నిర్వహించాలని, అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో పారిశుధ్యం అంతంత మాత్రంగా ఉందన్నారు. పురపాలక కార్మికుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో అపరిశుభ్రత రాజ్యమేలుతోందన్నారు. కొత్తగా ఏర్పాటైన నివాస ప్రాంతాల్లో వీధిలైట్లు, సిమెంటు రోడ్లు, డ్రైనేజి కాలువలు వెంటనే నిర్మించాలని కోరారు. పట్టణం చుట్టు పక్కల ఉన్న చెరువులను బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్‌తో నింపుతున్నారని, దీంతో పట్టణంలో భూగర్భ జలాలు ఇంకిపోయాయని చెప్పారు. పట్టణంలో ఏ కాలనీకి తాగునీటి సరఫరా లేదన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి పాత బస్టాండ్ తరలింపు కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. పట్టణంలో రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఫోటోల డిజిటల్ బోర్డులు, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుంచి చందాలు వసూలు చేస్తున్నా ఎవరూ మాట్లాడడం లేదన్నారు. బోర్డులు ఏర్పాటు చేస్తున్న వారి వద్ద నుంచి పబ్లిసిటీ ట్యాక్సు కూడా వసూలు చేయడం లేదన్నారు. పట్టణంలో మద్యం బెల్టు షాపులు పెరిగిపోతున్నా చర్యలు తీసుకోనే వారు లేరన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను తీర్చకపోతే భారీ ఎత్తున కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పట్టణ నాయకులు మోహన్‌రెడ్డి, మాదవన్, జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ఎన్నికలు వాయిదా

**విజయనగరం రూరల్ :** లోక్‌సత్తా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆగస్టు 25న స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ ఇక్కడ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు చెల్లించిన పన్నులకు తగ్గట్టుగానైనా సేవలు అందించకపోవడం శోచనీయమన్నారు. ప్రజారోగ్యానికి విఘాతం కలిగించేదిగా ఇక్కడ మున్సిపాలిటీ పనిచేస్తోందని, ఎక్కడ చూసినా పారిశుధ్యలోపంలోపాటు, పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలోనూ ఘోరంగా విఫలమైందన్నారు. పట్టణ ప్రజలు 'మంచినీటి' కోసం నెలకు రూ॥500 పైబడి వెచ్చించాల్సి రావడాన్నే తార్కాణంగా చెప్పవచ్చన్నారు. పారిశుధ్య పక్షోత్సవాలు, వారోత్సవాల పేరిట లక్షలాది రూపాయిలు దుర్వినియోగం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుందో అంతా ఆలోచించాలన్నారు. పట్టణంలో సగం ప్రాంతాలు అంధకారంలో మగ్గుతున్నాయని చెప్పారు. మున్సిపాలిటీలో సుపరిపాలన సాధించేందుకు లోక్‌సత్తా పార్టీకి ప్రజల మద్దతు అవసరమని, అందుకు అంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గడువులో ఎన్నికలు నిర్వహించాలి

**బొబ్బిలిటౌన్ :** పురపాలక సంఘంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఎన్నికలు గడువులోగా నిర్వహించాలని చైర్మన్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగాలని కోరుతూ స్థానిక మున్సిపల్‌న కార్యాలయం వద్ద ఆగస్టు 25న లోక్‌సత్తా పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. వార్డు కమిటీలు తక్షణమే ఏర్పాటుచేయాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని, వీధిదీపాలు ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. పరిశుభ్రమైన తాగునీరు అందించాలని, శ్మశానవాటికలను, రహదారులు నిర్మించాలని, అస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం సక్రమంగా అమలయ్యేటట్లు చూడాలని, రోడ్ల విస్తరణ తక్షణం ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, కప్పు గంగరాజు, ఆకుల దామోదర్‌రావు, పొట్నూరు లక్ష్మీ, కంకణాల సూరిబాబు, గిరడ భాస్కరరావు, జామి భాస్కరరావు, బంటు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా ప్రజాధర్నా

**నెహ్రూచౌక్ :** ప్రజలకు అండగా నిలిచే ప్రతినిధులను సకాలంలో ఎన్నుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జిల్లా లోక్‌సత్తా అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఆగస్టు 25న పార్టీ ఆధ్వర్యంలో ప్రజాధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామచంద్రరావు, మండల శాఖ అధ్యక్షుడు బి.శివకుమార్, యువసత్తా అధ్యక్షుడు శ్రీకాంత్, కె.తులసీరామ్ పాల్గొన్నారు.

# లోక్‌సత్తా పార్టీ జిల్లాల సమాచారం

## విజయనగరం జిల్లా

### ధరల పెరుగుదల పై మహిళా సత్తా సంతకాల సేకరణ

**విజయనగరం :** పెరిగిన నిత్యావసరాల ధరలు తగ్గించాలని కోరుతూ స్థానిక దాసన్నపేట రైతు బజారు వద్ద మహిళాసత్తా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాసత్తా ప్రతినిధులు పద్మావతి, యువసత్తా అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పి.వెంకటరమణ, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

### డిపాజిట్‌దారులకు చెల్లింపులు జరగాలి

**విజయనగరం :** అర్బన్ బ్యాంకులో డిపాజిట్ చేసిన ప్రతి ఒక్కరికీ చెల్లింపులు జరగాలని ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలని అర్బన్ బ్యాంకు డిపాజిట్‌దారులు రక్షణ వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అర్బన్ బ్యాంకు డిపాజిట్ దారుల రక్షణ వేదిక సంఘంను ఎన్నుకోవడం జరిగింది. ఈ వేదికకు అధ్యక్షుడిగా భీశెట్టి బాబ్జీ, కార్యదర్శిగా చింతలపూడి అప్పలరాజు ఎన్నికయ్యారు. సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు మహిళాసత్తా నాయకురాలు ఐ. అనంతలక్ష్మి, సుభద్రాదేవి, శ్రీనివాసరావు, శివరామారావు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌నేతల అధికార దుర్వినియోగం

**చీపురుపల్లి :** నియోజకవర్గంలోని అధికార పార్టీ నాయకులు అధికార దుర్వినియోగాలకు పాల్పడుతున్నారని లోక్‌సత్తా పార్టీ నాయకులు రెడ్డి లక్ష్మునాయుడు ఆరోపించారు. పట్టణంలో పోస్టాఫీసు ఎదురుగా ఉన్న ఆర్.ఇ.సి.ఎస్ బోర్డులపై సంవత్సరాల తరబడి కాంగ్రెస్ పార్టీ ఫోటోలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

### ప్రజాచైతన్యంతోనే సమస్యలు పరిష్కారం: లోక్‌సత్తా

**విజయనగరం :** ప్రజాసమస్యలు ఎవరికివారే పరిష్కరించుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయడానికి లోక్‌సత్తా ప్రజలకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేసిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. జిల్లాలో మొదట విడతగా విజయనగరం, బొబ్బిలిలలో కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశ్రమలు నెలకొల్పుతామనే సాకుతో ప్రజల సంపదను దోచుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు శివరామారావు, దయానంద్, తిప్పాన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఇదేం రైతు రాజ్యం? భీశెట్టి బాబ్జీ

**విజయనగరం (అర్బన్) :** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అత్యంత ఇష్టమైన 28.28 రకం కాంప్లెక్స్ ఎరువులని అందించడంలో విఫలమైన వ్యవసాయశాఖ జెడిని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ నిలదీశారు. తమ పార్టీ తరపున రైతన్న సమస్యే మా సమస్యగా తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమానికి లోక్‌సత్తా ప్రతినిధులు కె. డానియల్, కె. దయానంద్, పి.వి.వి.కె.శర్మ, తిప్పాన కోటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

### ప్రజలు చైతన్యవంతులైతేనే మార్పు సాధ్యం

**విజయనగరం :** ప్రజలు చైతన్యవంతులై ముందుకొస్తే గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుందని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో పట్టణంలోని ఒకటో వార్డు సీనియర్ నాయకులు బొద్దన గంగులు యాదవ్, తాడల వెంకట్రావు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు లోక్‌సత్తాలో చేరారు. పార్టీలో చేరిన సీనియర్ నాయకులు గంగులు యాదవ్ మాట్లాడుతూ తాను దిగజారుతున్న రాజకీయాలను చూసి లోక్‌సత్తాలో చేరానని తెలిపారు. వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిపాలనా తీరు మేడిపండు మాదిరిగా ఉందని ఇక్కడ పరిస్థితి మారాలంటే మున్సిపాలిటీ పనితీరుకు ప్రజలు వ్యతిరేకంగా ఏకం కావాలన్నారు.

## చిత్తూరు జిల్లా

### బెల్టుషాపుల పై లోక్‌సత్తా దాడి

**చిత్తూరు :** లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన చిత్తూరు రూరల్ మండలంలో నడుస్తున్న బెల్టుషాపులను ఎత్తివేయాలంటూ జిల్లా అధ్యక్షులు వి. విజయకుమార్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యాత్రలో పాల్గొనేందుకు రాష్ట్రం నుండి పార్టీ కార్యదర్శి వై. విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు యస్. మనోరమ, మహిళాసత్తా అధ్యక్షురాలు ఎన్. సరోజాదేవి, యువసత్తా అధ్యక్షులు దాసరి రత్నం లు పాల్గొన్నారు. మండల పరిధిలోని చెన్నమ్మ గుడిపల్లె గ్రామంలో బెల్టుషాపుల నిర్మూలనకు శ్రమించారు. అనంతరం పట్టణంలోని శ్రీనివాసా థియేటర్ వద్ద వైన్ షాపులకు అనుసంధానంగా ఉన్న అక్రమ సిట్టింగ్ అమ్మకాన్ని అడ్డుకున్నారు. కోడిగుట్ట గ్రామంలో అక్రమ బెల్టుషాపులు గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చామని వి. విజయకుమార్ తెలిపారు.









మద్యనియంత్రణ ప్రజల భుజస్కందాలపైనే ఉందని దీనిపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరముందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయేందర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగిస్తూ...మన జాతిపిత చెప్పినట్లు మద్యం ద్వారా వచ్చిన డబ్బులతో సంక్షేమ పథకాలు నడపాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ ఉపాధ్యక్షురాలు యస్. మనోరమ మాట్లాడుతూ... ఏరులై పారుతున్న మద్యం వల్ల మహిళల బతుకు దిన దిన గండంగా మారిందన్నారు. మహిళాసత్తా అధ్యక్షురాలు ఎన్. సరోజాదేవి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా మహిళాసత్తా నడుపుతున్నా ఈ ఉద్యమం మహిళల భాగస్వామ్యంతోనే విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువసత్తా అధ్యక్షుడు దాసరి రత్నం మట్లాడుతూ... యువత మద్యం బారిన పడకుండా సక్రమమైన దారిలో నడవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న బెల్టుషాపుల మూసివేతకు అందరూ ప్రయత్నించాలన్నారు. జిల్లా అధ్యక్షులు జయకుమార్ మాట్లాడుతూ... బెల్టుషాపులను ధ్వంసం చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా

### మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం కావాలి

**బోధన్ :** లోక్‌సత్తా పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం కావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంరెడ్డి అన్నారు. బోధన్ పట్టణం శక్కర్‌నగర్ మజ్దూర్ సదన్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 35 వార్డులలో అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. ప్రతి వార్డులో ఎజెండా తయారుచేస్తామన్నారు. వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తామని పార్టీ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జీ కొంగర గంగాధర రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం ఎలా సాధించాలి, పార్టీ కార్యకర్తలు అందుకు ఎలా కృషి చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో బోధన్‌లో అన్ని సీట్లుకు పోటీ చేస్తామని చెప్పారు. విద్యావంతులు, ప్రజాసేవ పట్ల ఆసక్తి గలవారు తమ పార్టీలో చేరవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ కులకర్ణి, శేఖర్, సత్యనారాయణ, పద్మశేఖర్, ఎ.కె.లత, గిరిజ, మహేష్‌గౌడ్, నాగరాణిలు పాల్గొన్నారు.

**లోక్‌సత్తా పట్టణ అడహాక్ కమిటీ ఎన్నిక :** లోక్‌సత్తా పార్టీ పట్టణ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో-కన్వీనర్‌గా షేక్ అశ్వీక్‌హుస్సేన్, సభ్యులుగా ఎం.డి. సాజిత్, సయ్యద్ సలీం, మహ్మద్‌జియా, షేక్ అజాస్, అబ్దుల్ మతిన్‌లు ఎన్నికయారు.

## కర్నూలు జిల్లా

### లోక్‌సత్తా సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ఆదోని :** లోక్‌సత్తా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం డివిజన్ కేంద్రమైన ఆదోని పట్టణంలో ప్రారంభమైంది. పట్టణంలో మెంబర్‌షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్ విగ్రహం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని సభ్యత్వాన్ని స్వీకరించారు. ముందుగా భాస్కర్ అనే డిగ్రీ విద్యార్థితో సభ్యత్వాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రజలు ముఖ్యంగా యువత, మహిళలు, నేనుసైతం మార్పుకోసం అన్న నినాదంతో లోక్‌సత్తా పార్టీ సభ్యులుగా చేరి విజయవంతం చేయాలని శ్రీనివాస్‌తో పాటు సోషియల్ వర్కర్ వేమల రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా కార్యవర్గ సభ్యులు ఎస్. అబ్దుల్‌బాషీద్ పూజారి మధు, పి. శ్రీనివాసులు, మాణిక్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

విద్యార్థులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పార్టీ జిల్లా

కార్యదర్శి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 వార్డులోని మున్సిపల్ పాఠశాలలను పరిశీలించారు. బెంచీలు, మరుగుదొడ్లు, తాగునీటి సమస్యలను గుర్తించారు. సమస్యల నివృత్తి విషయమై నాయకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.ఎస్. వాసు తదితరులు పాల్గొన్నారు.

### విద్యాహక్కు చట్టం అమలు పై లోక్‌సత్తా పార్టీ సర్వే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టంగా అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం అమలు కాని పాఠశాలలను లోక్‌సత్తా పార్టీ దత్తత తీసుకొని, వాటిని అమలు జరిపే విధానం కోసం పోరాటం చేస్తుందని పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసు పేర్కొన్నారు. 15 వార్డులోని ప్రైమరీ పాఠశాలలో రెండు స్కూళ్ళు ఒకే గదిలో జరుగుతున్నాయని 82 మంది విద్యార్థులకు, మరో స్కూలులో 56 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. ఈ సమస్యలను లోక్‌సత్తా పార్టీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతుందని పార్టీ నాయకులు తెలిపారు.

### ఆదుకునే వారికే ప్రజలు పట్టం

**కర్నూలు :** తమ సమస్యల పరిష్కారంలో ముందున్న వారికే ప్రజలు పట్టం కడతారని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు జి. నరసింహులు అన్నారు. రాబోవు మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ఆధ్వర్యంలో ఈశ్వరనగర్‌లో నాయకత్వం లక్షణాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.జి.శంకర్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### మద్యం గొలుసు దుకాణాలను నిషేధించాలి

**గుంటూరు :** జిల్లాలోని అన్ని గ్రామాలలో గుడి,బడి తేడాలేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని లోక్‌సత్తా, మహిళాసత్తా జిల్లా అధ్యక్షులు, ఓ.నారాయణరెడ్డి, అరుణకుమారి ఆరోపించారు. సత్తెనపల్లి మండలానికి చెందిన మహిళలతో కలసి వినతి పత్రం కలెక్టరు రామంజనేయులకు అందించారు.

### ఒకటవ పోలీసు స్టేషన్ ప్రక్షాళన చెయ్యాలి : లోక్‌సత్తా

**నరసరావుపేట :** ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్‌లో నెలకొన్న పరిస్థితిని చక్కదిద్ది ప్రక్షాళన చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదరగోపీచంద్ సి.ఐ.ని కోరారు. స్టేషన్లో ఫిర్యాదులు ఇస్తుంటే తీసుకోవడంలేదని, తీసుకున్న వాటికి అందినట్లు ధృవీకరించడం లేదన్నారు. ఎఫ్.ఐ.ఆర్. చేసిన తరువాత ఫిర్యాదు దారుడిని పిలిచి కాపీ ఇవ్వాల్సి ఉండగా అది అమలు జరగటం లేదన్నారు. కొందరు దళారీలు స్టేషన్‌లో చేరి నిందుల పక్షాన వకాల్తా పుచ్చుకొని, ఫిర్యాదు దారులను, వారి తరపున వారిని బెదిరిస్తున్నారని అన్నారు. ఇకనైనా సి.ఐ. ఈ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం చేయాలని గోపీచంద్ కోరారు.

### స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలి : లోక్‌సత్తా

**గుంటూరు :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన అభ్యర్థులను ఎన్నిక చేసి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలని జిల్లా అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బూత్‌స్థాయి నుంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ఈ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేశారు. లలిత కుమారి, దుర్గాదేవి, వేణు, గోపీచంద్, శ్రీనాథ్‌రెడ్డిలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివనాగేశ్వరరావు, శరత్‌బాబు సాంబయ్య పాల్గొన్నారు.

### గ్రామాల్లో అశాంతికి ప్రభుత్వానిదే బాధ్యత

**గుంటూరు :** ప్రభుత్వ మద్యవిధానం వల్ల గ్రామాల్లో ఘర్షణ వాతావరణం ఏర్పడుతోంది. సత్తెనపల్లి సమీపం భీమవరం గ్రామంలో ఘర్షణలు జరిగినట్లు పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉన్న పల్లెసీమల్లో మద్యం చిచ్చు పెడుతోందన్నారు. గ్రామల్లో మద్యం షాపుల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలకు, ప్రజల మధ్య ఏర్పడిన ఘర్షణ వాతావరణానికి జరుగుతున్న నష్టానికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. తక్షణమే గ్రామలలో బెల్టుషాపులు మూసివేసి ప్రజలకి ప్రశాంత వాతావరణం కలిగించాలన్నారు.

### పాలనా వైఫల్యం వల్లే ప్రాంతీయ అసమానతలు ఓ.నారాయణరెడ్డి

**గుంటూరు :** రాష్ట్రంలో పాలనా వైఫల్యం వల్లే ప్రాంతాయ అసమానతలు తలెత్తాయి. మొత్తం వ్యవస్థీకృత వైఫల్యాల కారణంగా అనేకరూపాల్లో ప్రాంతీయ అసమానతలు వెలుగులోకి వచ్చాయి. దోపిడిలో వాళ్ళ భాగం వాళ్ళకు అందకపోవడం వలన ఈ వాదాలు పుట్టుకొస్తున్నాయి.

### నగరంలో ట్రాఫిక్ పరాకాష్టకు చేరింది

**గుంటూరు :** నగరంలో ప్రయాణికుల బ్రతుకులు గాలిలో దీపాలుగా మారాయని లోక్‌సత్తా నాయకులు ఓ.నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ట్రాఫిక్ పరాకాష్టకు చేరిందని దీనికి అధికారుల అలసత్వం తోడైందని వాటికి నిదర్శనం నగరంలో జరుగుతున్న ప్రమాదాలే సాక్ష్యమన్నారు. స్కూలు బస్సులు సైతం ప్రమాదాలకు లోనవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు.

### గుంటూరు ఛానల్‌ను రక్షించండి : లోక్‌సత్తా

**గుంటూరు సిటీ :** లక్షలాది మంది ప్రజలకు మంచినీరు అందిస్తున్న గుంటూరు ఛానల్ మీద ప్రభుత్వం శ్రద్ధ వహించాలని జిల్లా అధ్యక్షుడు ఓ.నారాయణరెడ్డి అన్నారు. జిల్లా వాసులకు త్రాగునీరు అందిస్తున్న గుంటూరు ఛానల్‌పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, శ్రద్ధ తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.

కాలువలో కలుస్తున్న పశువుల కళేబరాలు, బట్టలుతకటం వంటి చర్యలను నిరోధించాలన్నారు. లేకుంటే ఆ నీటిని తాగి ప్రజలు రోగాలబారిన పడతారని హెచ్చరించారు.



## నైతిక విలువలను కాపాడాల్సిన బాధ్యత పత్రికలదే

**నరసరావుపేట :** ప్రజా జీవనానికి ప్రాణ ప్రదమైన నైతిక విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై ఉందని మానవ హక్కుల కమీషన్ సభ్యులు కాకుమాను పెద పేరిరెడ్డి అన్నారు. మీడియా స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. ఆగస్టు 14న అతిథి గృహంలో ఉన్న పేరిరెడ్డిని అశ్లీలతా ప్రతిఘటనా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లోక్‌సత్తా నాయకులు ఈదర గోపిచంద్ తదితర సభ్యులు కలిసి దిన, వార పత్రికలు, మీడియాలలో ప్రతిదినం వస్తున్న అశ్లీల అసభ్యకర ప్రకటనలు మానవ హక్కులకు భంగకరంగా ఉన్నాయని వినతిపత్రం సమర్పించారు. వీటిపై దృష్టిని సారించి సభ్యత, నీతి, స్త్రీ గౌరవాలను కాపాడాలని ప్రజా సంఘాల నేతలు పేరిరెడ్డిని కోరారు. కమీషన్ పూర్వపు ఛైర్మన్ జస్టిస్ సుభాషణ్ రెడ్డిని జూలై 26వ తేదీన హైదరాబాద్‌లో కలిసి ఫిర్యాదు చేశామని దీనిపై పోలీస్ కమీషనర్‌కు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. ఈ కేసును చిత్తశుద్ధితో విచారించి న్యాయం చేయాలని వారు అభ్యర్థించారు. పేరిరెడ్డిని కలిసిన వారిలో లోక్‌సత్తానేత ఆళ్ళ సుబ్బారెడ్డి, మహిళాసత్తా, అధ్యక్ష, కార్యదర్శులు జి.నిర్మాలాబోస్, విజయశ్రీలు ఉన్నారు. పేరిరెడ్డి స్పందిస్తూ కేసు విచారణను సత్వరమే చేపట్టి న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

# కృష్ణా జిల్లా

## మద్యం సేవించడం వల్లే రోడ్డు ప్రమాదాలు

**పటమట :** రాష్ట్రంలో జరిగే ప్రతి మూడు ప్రమాదాల్లో ఒకటి మద్యం సేవించడం వల్లే జరుగుతోందని అధికార లెక్కలు తెలుపుతున్నాయని వెంటనే మద్యనియంత్రణ చర్యలను చేపట్టాలని రాష్ట్రప్రధాన కార్యదర్శి కఠారి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యం మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు లోక్‌సత్తా పార్టీ రాజీలేని పోరాటం నిర్వహిస్తోందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోరమ, మహాలక్ష్మీ, మహిళాసత్తా అధ్యక్షురాలు సరోజాదేవి, యువసత్తా రాష్ట్ర అధ్యక్షులు రత్నం, జిల్లా అధ్యక్షుడు కామినేని పట్టాభిరామయ్య, కార్యదర్శి చెన్నుపాటి నజీర్, అర్బన్ అధ్యక్షులు చుండూరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## మద్యనియంత్రణపై లోక్‌సత్తా చైతన్య యాత్ర

**అజిత్‌సింగ్‌నగర్ :** ఆరోగ్యాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని మద్య నియంత్రణపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడమే లోక్‌సత్తా పార్టీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ నుంచి కృష్ణాహోటల్ సెంటర్ మీదుగా పైపుల రోడ్డు వరకు మద్యనియంత్రణ చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాసత్తా అధ్యక్షురాలు లలితకుమారి, అర్బన్ జిల్లా అధ్యక్షులు చుండూరి రాజేంద్రప్రసాద్, బి.కొండలరావు, బి.అశోక్, బి.మురళికృష్ణ, రత్నం, పట్టాభిరామయ్య, సి.హెచ్.ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలేని పాలన అందించాలి

**కృష్ణలంక :** లోక్‌సత్తాపార్టీ విజయవాడ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల శిక్షణ తరగతులు సూర్యారావుపేటలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి వజీర్ మాట్లాడుతూ లోక్‌సత్తా పార్టీ స్థానిక ప్రభుత్వాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అవినీతి లేని పాలనను అందించాలని ప్రతి డివిజన్‌లో ప్రజలు ప్రత్యక్ష ప్రాతినిధ్యం కలుగజేయాలన్నారు. అర్బన్ అధ్యక్షుడు చుండూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో గత పాలకుల వైఫల్యాలను వివరిస్తూ లోక్‌సత్తా పార్టీకి, ఇతర వ్యాపార పార్టీలకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రధాన కార్యదర్శి వి.రాజమణి, మురళీకృష్ణా, కేవీపీ బసవేశ్వరరావు, సత్యనారాయణ, సుందరయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కొమ్ముకు వేలాడుతున్న రోశయ్య

**పటమట :** పరిపాలనా సామర్థ్యాన్ని కోల్పోయిన రోశయ్య ప్రభుత్వం కేంద్రం కొమ్మును పట్టుకొని వేలాడుతోందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు డివివిఎస్ వర్మ ఎద్దేవా చేశారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల కమిటీ ప్రతినిధుల జోన్ సమావేశం వేదిక ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో గడ్డుకాలం ఎదుర్కోబోతుందని జోస్యం చెప్పారు. ఇటీవల జరిగిన సర్వేలో ముఖ్యమంత్రి రోశయ్యకు 6శాతం ప్రజలే మొగ్గుచూపుతున్నారని వెల్లడైందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఎత్తుగడలు ఎక్కువై నాయకత్వం సంక్షోభం చోటుచేసుకుందన్నారు. ప్రజలకు అనుకూలమైన రాజకీయాలు నడపగలిగిన పార్టీ లోక్‌సత్తా మాత్రమే అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర

ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, విజయవాడ అర్బన్ అధ్యక్షుడు చుందూరి రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా అధ్యక్షుడు డా॥కామినేని పట్టాభిరామారావు, గుంటూరు జిల్లా మహిళాసత్తా కార్యదర్శి దుర్గాదేవి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు వర్ధన్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ పాల్గొన్నారు.

### ప్రజల చేతుల్లో అధికారమే లక్ష్యం : జయప్రకాష్‌నారాయణ్

**అజిత్‌సింగ్ నగర్ :** స్థానిక సమస్యలు పరిష్కరించుకునేందుకు ప్రజల చేతిలోనే అధికారం ఉండాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా॥జయప్రకాష్ నారాయణ్ అన్నారు. 59వ డివిజన్ లోక్‌సత్తా పార్టీ కార్యాలయాన్ని కండ్రికలో ఆయన చిన్నారితో ప్రారంభోత్సవం చేయించారు. అనంతరం మాట్లాడుతూ మన ప్రాంతంలోని సమస్యలు పరిష్కరించుకునేందుకు దేహీ అని వినతులు సమర్పించుకోవల్సిన పనిలేదన్నారు. పార్లమెంట్ సభ్యుడు అధికారం పార్లమెంటులో ఉండాలనీ, శాసన సభ్యులవి శాసనసభలో ఉండాలని, నగరానికి వస్తే కార్పొరేషన్‌లోనే ఉండాలన్నారు. ప్రస్తుత రాజకీయాలు భూకబ్జాలు, పంచాయితీలే కీలకంగా మారాయన్నారు. ఎన్నుకోవడిన లోక్‌సత్తా అభ్యర్థి అవినీతికి పాల్పడితే బెత్తం పట్టుకుని తాటతీసే యంత్రాంగాన్ని సైతం సిద్ధం చేస్తుందన్నారు. నగరం నుంచి ర్యాలీగా విచ్చేసిన జేపీ అక్కడ నుంచి పాదయాత్ర ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ సభా స్థలానికి చేరుకున్నారు. కండ్రిక్ ప్రాంతంలో పాటు, సంగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల నుంచి మధ్యతరగతి వర్గాల ప్రజలు జేపీ ప్రసంగం వినేందుకు వచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బూర్ల కొండలరావు, నాయకులు రాజేంద్రప్రసాద్ చెన్నుపాటి వజీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### డ్రైవర్లకు లోక్‌సత్తా నేత అన్నదానం

**గుంతకల్లు :** బైపాస్‌రోడ్డు ఏర్పాటు కోసం చేపట్టిన ఆందోళనలు కారణంగా స్తంభించి పోయిన లారీల డ్రైవర్లకు లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎస్.రామ్మోహన్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పట్టణ శివారు ప్రాంతం నుండి పెంచలపాడు వరకు ఆగిన లారీలకు ఆటోలలో అన్నం తరలించి వారికి అందచేశారు. దాదాపు వందపందికి చేపట్టిన అన్నదానంపై లారీలడ్రైవర్లు, క్లీనర్లు రామ్మోహన్‌రావును కొనియాడారు.

### మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకే ప్రాధాన్యం

**గుంతకల్లు :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకే అధిక స్థానాలు కేటాయిస్తామని నియోజక వర్గ ఇన్‌ఛార్జీ ఎస్.రామ్మోహన్‌రావు తెలిపారు. సమావేశంలో లోక్‌సత్తా పార్టీ రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాల ఇన్‌చార్జీలు బీ.బాబు, కె.నాగేంద్ర పాల్గొన్నారు.

### మహాత్మాగాంధీకి వినతి పత్రం సమర్పణ

**గుంతకల్లు :** గుంతకల్లులో ముఖ్యంగా నీటి సమస్యను తీర్చలేక పోతున్నారు. నీటికి బదులుగా మద్యం ఏరులై పారుతోంది. స్వతంత్ర్యం తెచ్చిన తాతా ఏమిటీ రాత! ముఖ్యంగా పట్టణంలో బెల్టుషాపులు ప్రతివార్డుకు రెండు మూడు ఉన్నాయి. పట్టణంలో గుడిదగ్గర, బడిదగ్గర ఆసుపత్రుల దగ్గర తదితర ద్రేశాలకు 100 మీటర్ల దూరంలో ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే వాటిని నియంత్రించేలా నాయకులకు అధికారులకు బుద్ధి ప్రసాధించాలని గాంధీ విగ్రహానికి లోక్‌సత్తా పార్టీ నాయకలు రామ్మోహన్‌రావు వినతిపత్రం సమర్పించారు.

## విశాఖపట్నం ప్రజా ధర్నా




### గడువులోగా మున్సిపల్ ఎన్నికలు జరపాలని లోక్‌సత్తా డిమాండ్

**విశాఖపట్నం, వన్‌టౌన్ :** నిర్ణీత గడువులోగా జిల్లాలోని భీమిలి, అనకాపల్లి మున్సిపాల్టిలకు ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ లోక్‌సత్తా నగర కమిటీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఆగస్టు 25న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, డి.ఆర్.ఓ.ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లోక్‌సత్తా జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఆనంద్ బీహారిలాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎన్.వేణుగోపాల్, బి.సత్యనారాయణ, శ్రీనివాస వర్మ, సీహెచ్ చంద్రశేఖర్, కె.ఎస్.బాబు, ఆలీ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**మనం పరుల కోసం చేసేదే శాశ్వతంగా నిలిచిపోతుంది మనకోసం మనం చేసేది మనతోనే అంతరించి పోతుంది.** – గాంధీజీ

**మీరు చేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే !** – హెన్రీఫోర్ట్

# లోక్‌సత్తా పార్టీ కి తోడ్పాటునివ్వండి

ప్రియమైన మిత్రులకు

అక్టోబరు 2, 2006 న లోక్‌సత్తా పార్టీ ఆవిర్భవించింది. భారత ఎన్నికల కమీషన్ దగ్గర అధికారయుతంగా రిజిస్టరు అయింది. లోక్‌సత్తా పార్టీ మనసా, వాచా, కర్మణా ఒక జాతీయ పార్టీగా వ్యవహరిస్తుంది. పార్టీ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలు ముఖ్యం అని భావిస్తుంది. కుల, మత, ప్రాంతీయ, భాషావిభేదాలకు అతీతంగా మనం అందరం భారతీయులం అన్న భావనతో వ్యవహరిస్తుంది.

ప్రస్తుత రాజకీయం పతనావస్థలో వుంది. క్షీణ సంస్కృతిలో వుంది. సమాజహితం కోసం చేసే ఒక పవిత్ర కార్యకలాపంగా వుండాల్సిన రాజకీయం కేవలం అధికార క్రీడగా మారింది. అందుకోసం డబ్బుసంచుల మీద, నేర చరితుల మీద, అవినీతి మీద ఆధారపడి మనుగడ సాగిస్తున్నది. స్వాతంత్ర్య ఫలాలు, ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందకుండా పోతున్నాయి. ఈ క్షీణ రాజకీయ సంస్కృతిని రూపుమాపాలి. ఇదొక చారిత్రక అవసరం. ఈ చారిత్రక అవసరాన్ని నెరవేర్చడానికి ప్రస్తుత రాజకీయాన్ని మార్చడం లక్ష్యంగా ఒక కొత్త రాజకీయాన్ని, కొత్త సంస్కృతిని సాధించే కొత్త తరహా పార్టీగా లోక్‌సత్తా పార్టీ రూపుదిద్దుకుంది.

చెడ్డవారి దుర్మార్గం కంటే మంచి వారి మౌనం చేటు అన్నది సూక్తి. మంచి రాజకీయం కోరే వారంతా మౌనం వీడాలి. గళం విప్పాలి. ఒక వేదికలో సంఘటితం కావాలి. లోక్‌సత్తా పార్టీ అలాంటి వేదికగా వ్యవహరిస్తుంది. ఈ వేదికలో మీరు, మీ మిత్ర బృందం ప్రత్యక్షంగా, పరోక్షంగా పాలుపంచుకోవలసిందిగా కోరుతున్నాం.

ప్రజాస్వామ్యానికి రాజకీయ పక్షాలు అవసరం. సమాజహితం కోసం, రాజకీయం నిర్వహించడానికి పార్టీలకు నిధులు అవసరం. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇస్తే పూర్తి పన్ను రాయితీ కల్పిస్తూ చట్టం కూడా వచ్చింది. ప్రస్తుతం రాజకీయ పార్టీలు ఓట్ల కొనుగోళ్ల కోసం, మద్యం పంపిణీ కోసం, ఇతర ప్రలోభాల కోసం, నేర చరితుల పోషణ కోసం చేసే చట్ట విరుద్ధమైన ఖర్చుల కోసం చట్ట విరుద్ధమైన నిధుల సేకరణ మీద ప్రధానంగా ఆధారపడుతున్నాయి.

లోక్‌సత్తా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఎట్టి పరిస్థితులలోనూ ఓట్ల కొనుగోళ్ళకీ, మద్యం పంపిణీ తదితర ప్రలోభాలకీ వారి స్వంత సొమ్ము కాని, విరాళాల సొమ్ము గాని వినియోగించరు. ఎన్నికల కమీషన్ పెట్టిన పరిమితికి లోబడి చట్టబద్ధంగానే ఖర్చు చేస్తారు.

లోక్‌సత్తా పార్టీ పూర్తిగా చట్టబద్ధంగానే విరాళాలు సేకరిస్తుంది, చట్టబద్ధమైన ఖర్చులకే వినియోగిస్తుంది. మీరు చెక్కు ద్వారా లేదా నగదు రూపంలో రశీదు తీసుకుని విరాళం ఇవ్వండి. ఆ మొత్తానికి మీరు ఆదాయపు పన్ను రాయితీని పూర్తిగా పొందవచ్చును. మీరు ఇచ్చే ప్రతి రూపాయి సమాజహితం కోసం చేసే మంచి రాజకీయానికి వినియోగిస్తాం. అందుచేత ఉదారంగా విరాళం ఇచ్చి లోక్‌సత్తా పార్టీకి తోడ్పాటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాం.

అభివందనాలతో...

(డా॥ జయప్రకాష్ నారాయణ్)
లోక్‌సత్తా పార్టీ జాతీయ సమన్వయకర్త

**Note:**

1. Lok Satta Party is registered as a political Party under section 29A of 'Representation of the people Act 1951' with Election Commission of India vide proceedings No. 56/152/2006/J.S.III/320 dated 22nd December 2006.
2. As per the provisions of Section 80 GGB of Income Tax Act, any sum contributed by an Indian Company to Lok Satta Party is fully deductable from its total income for the corresponding year, subject to a ceiling of 5% of the net average annual profit of three latest accounting years.
3. As per the provisions of Section 80 GGC of income Tax Act any contribution made by any person to Lok Satta Party is fully deductable form his/her total income for the corresponding year. There is no ceiling on such personal contributions. Tax exemption will apply to any amount.

RNI Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



లోక్‌సత్తా పార్టీ [illegible] విభాగం సేవలతో
పార్టీ జాతీయ అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
H No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan. Flat No. B. 504, Padia Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC "X" Roads, Hyderabad